


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :254 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 23 - మార్చి - 2026

## బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి రికార్డు స్థాయిలో ఆదాయం



30 రోజుల వ్యవధిలోనే స్వామివారికి రూ.7.19 కోట్లకు పైగా కానుకలు లభించాయి.

దేవస్థానం అధికారులు తాజాగా నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.7,19,58,064 నగదు లభించినట్లు వెల్లడించారు.

శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దేవస్థానానికి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. ఇటీవల భక్తుల రద్దీ పెరగడంతో హుండీ ఆదాయం భారీగా పెరిగింది. కేవలం 30 రోజుల వ్యవధిలోనే స్వామివారికి రూ.7.19 కోట్లకు పైగా కానుకలు లభించాయి. దేవస్థానం అధికారులు మిగతా..2లో

## తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు.. టీడీఆర్‌పై కొత్త గైడ్‌లైన్స్ జారీ

కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.

40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది.

తెలంగాణలో భవన నిర్మాణ నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు 21 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను ఇకపై హైరైజ్‌గా పరిగణించనున్నట్లు స్పష్టం చేసింది. నిర్మాణ రంగంలో పారదర్శకత, క్రమబద్ధీకరణ లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది. కొత్త నిబంధనల ప్రకారం 2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. మిగతా..2లో

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన



- తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు.
- గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

జగిత్యాల, , మార్చి22 : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త

# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం

**తొలి విడతగా రూ.3,5౦౦ కోట్లు అన్నదాతల ఖాతాల్లో నిధులు జమ చేయనున్న ప్రభుత్వం**

- రైతు భరోసా కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం
- అన్నదాతల ఖాతాల్లో జమయ్యేది మాత్రం కాదు
- రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల



హైదరాబాద్: : రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో మిగతా..2లో

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు.
- నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు.
- అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు.



సిద్ధిపేట జిల్లా, మార్చి22: ఇవాళ(ఆదివారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల మిగతా..2లో

## ఇరాన్ పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం- ఇది పిరికితనానికి, ద్రోహానికి నిదర్శనం



- ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఖండించడంలో మోదీ ప్రభుత్వం విఫలం
- ఇది భారత నాగరికత విలువలకు ద్రోహం చేసినట్లే- కాంగ్రెస్ విమర్శలు

ఢిల్లీ : ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ లు చేస్తున్న దాడుల విషయంలో మోదీ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇరాన్ పై జరుగుతున్న వైమానిక దాడులను, ఆ దేశ అగ్రనేతల హత్యలను, అక్కడ బలవంతపు పాలనా మార్పు కోసం జరుగుతున్న ప్రయత్నాలను

## జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు

- జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన
- జైళ్లలో రద్దీ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై నివేదిక ఇవ్వాలన్న సుప్రీంకోర్టు
- అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



ఢిల్లీ : దేశవ్యాప్తంగా జైళ్లలో రద్దీ ఎక్కువగా ఉండటంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఖైదీల రద్దీని నియంత్రించేందుకు తీసుకుంటున్న చర్యలతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న వసతులపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా జైళ్లలో స్థితిగతులపై దాఖలైన పిటిషన్‌ను సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం, ఈ ఏడాది మార్చి 1 నాటికి జైళ్లలో ఉన్న ఖైదీల సంఖ్య, మంజూరైన సామర్థ్యం వంటి వివరాలను మే 18 లోగా అఫిడవిట్ రూపంలో దాఖలు చేయాలని హోంశాఖ కార్యదర్శులను ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా..2లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ కీలక భేటీ

**ఢిల్లీలో మంత్రులతో ప్రధాని మోదీ సమీక్ష**

- పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో ఇంధన కొరతపై ప్రధాని సమీక్ష
- నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష



ఢిల్లీ : పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సీనియర్ మంత్రులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై ప్రధాని మోదీ చర్చించారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి మిగతా..2లో

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ



- ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు.
- విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు.
- ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి.

## నిరుపేదను ఆదుకోవాలన్న సంకల్పంతోటే జీవిత భీమా

- మానవీయ కోణంలో ఆలోచించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు.
- రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేదను ఆదుకోవాలన్న సంకల్పంతో జీవిత భీమా తీసుకువచ్చామని తెలిపారు.



హైదరాబాద్, మార్చి 22: రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేదను ఆదుకోవాలన్న సంకల్పంతో జీవిత భీమా తీసుకువచ్చామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. తన పాదయాత్ర సమయంలో కుటుంబ పెద్దను కోల్పోయిన వారిని చూశానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రాష్ట్రంలో పర్యటించే సమయంలో దయనీయమైన, నిస్సహాయమైన కుటుంబాలను చూశారని పేర్కొన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మిగతా..2లో

## మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్

**కూటమి మంత్రులు**

- ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు
- మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో ప్రాజెక్టు సాకారం
- స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరణ



అమరావతి : ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఉక్కు కర్మాగారం రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. మొత్తం 5,465 ఎకరాల్లో రెండు దశల్లో సాకారం కానున్న ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి జిల్లా రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. అదే విధంగా రేపు రాజయ్యపేటలో జరిగే స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా మంత్రులు వివరించారు. దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చిందని మిగతా..2లో

అక్షర విజేత
సోమవారం- 23 - మార్చి - 2026

మొదటి పేజి తరువాయి

## అధికార పీఠంపై 8,931 రోజులు... ప్రధాని మోదీకి అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

చారిత్రక మైలురాయిని చేరుకున్న సందర్భంగా ఈ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. దేశానికి 8,931 రోజుల పాటు సేవను పూర్తి చేసుకోవడం నిజంగా ఒక అద్భుతమైన విజయం. ఈ అసాధారణ ఘనత, మన దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల ఆయనకున్న అంకితభావానికి, దార్శనిక నాయకత్వానికి, అవిశ్రాంత నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. 2047 నాటికి 'వికసిత భారత్'ను నిర్మించాలన్న ఆయన దార్శనికత మనందరిలో స్ఫూర్తిని నింపుతూ, దేశాన్ని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపిస్తోంది. దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే ఈ ప్రయాణంలో ఆయనకు మరింత శక్తి, మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అంటూ చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ప్రధాని మోదీ కీలక భేటీ

ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు.

### గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు

మరోవైపు గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపులను పెంచింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాను పెంచేందుకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తులను 10 రోజులలోపు పరిష్కరించాలని పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ ఆదేశించింది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, పీఎన్‌జీకి మారాలని పట్టణ, నగరాల్లోని వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులకు సూచించింది. గృహ ఎల్పీజీ సరఫరా స్థిరంగా ఉందని, పంపిణీ కేంద్రాల వద్ద ఎక్కడా సరఫరా నిలిచిపోలేదని, పేర్కొంది. భయాందోళనలతో చేసే బుకింగ్‌లు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొంది.

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ

అమరావతి : యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## తెలంగాణలో బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు.. టీడీఆర్‌పై కొత్త గైడ్‌లైన్స్ జారీ

40 అడుగుల రోడ్డు వద్ద 3 అంతస్తులు, 60 అడుగుల రోడ్డు వద్ద 4, 80 అడుగుల రోడ్డు వద్ద 5 అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అయితే, 10 అంతస్తులు దాటిన భవనాలకు టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులు దాటిన భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించారు. 750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో నిర్మించే 18 నుంచి 21 మీటర్ల ఎత్తున్న భవనాలకు టీడీఆర్ వాడకాన్ని తప్పనిసరి చేశారు. నాన్ హైరైజ్ భవనాలకు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్‌లో సడలింపులు ఇవ్వగా, హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతించారు. భవన నిర్మాణ అనుమతి కోసం దరఖాస్తు చేసే సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి ముందు చెల్లించాల్సి ఉంటుందని తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మార్పులు నిర్మాణ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి రికార్డు స్థాయిలో ఆదాయం

తాజాగా నిర్వహించిన హుండీ లెక్కింపులో రూ.7,19,58,064 నగదు లభించినట్లు వెల్లడించారు. నగదుతో పాటు 122 గ్రాముల బంగారం, 6 కిలోల 550 గ్రాముల వెండిని కూడా భక్తులు స్వామివారికి సమర్పించారు. వీటితో పాటు పలు దేశాలకు చెందిన విదేశీ కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభించాయి. ఇటీవల ముగిసిన ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు మల్లన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కారణంగానే హుండీ ఆదాయం గణనీయంగా పెరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. ఆలయ ఈవో, సిబ్బంది పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘా నడుమ హుండీ లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు.

## నిరుపేదను ఆదుకోవాలన్న సంకల్పంతోటే జీవిత భీమా

మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారి కుటుంబ జీవిత భీమా ప్రవేశపెట్టాము. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ప్రత్యేకంగా నిధులు కేటాయించాము. ఈ ఏడాది కూడా ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఇళ్లు కేటాయిస్తున్నాము. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉంటే.. కోటి 6 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి ఆహార భద్రత కల్పించాము. క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఉద్యోగులకు ఇస్తున్నాము. రాష్ట్రంలో 14 వేల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణం పూర్తి చేశాము'.. 'ప్రతి పేదవాడికి మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాన్ని జోన్‌లుగా విభజించి ప్రణాళిక బద్దంగా అభివృద్ధి, సంక్షేమం కొనసాగిస్తున్నాము. రాష్ట్ర వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాము. వరికి భోనస్ ఇస్తున్నాము. ప్రతిష్టాత్మక యూనివర్శిటీలు హైదరాబాద్‌కు వస్తున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాము. గోదావరి పుష్కరాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నాము. బాసర నుంచి భద్రాచలం వరకు పుష్కరాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబోతున్నాము. తెలంగాణలో జీవించటం అదృష్టం అనుకునే స్థాయిలో పాలన కొనసాగిస్తున్నాము' అని అన్నారు.

## భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతి ఏఐ, క్వాంటం వ్యాలీపై ఫోకస్: సీఎం చంద్రబాబు

హైదరాబాద్ లోని ఐఎస్‌బీలో సౌత్‌ఏషియా లెర్నింగ్ సమ్మిట్, 2026 – ట్రాన్స్‌ఫామింగ్ ఏఐ సదస్సులో పాల్గొన్న చంద్రబాబు – ద ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీతింగ్ అనే అంశంపై ప్రసంగించిన సీఎం

అమరావతి భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అభివృద్ధి చెందుతుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీని అనుసంధానించి అమరావతిని స్మార్ట్, బ్లూ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్–2026, ట్రాన్స్‌ఫార్మింగ్ ఏఐ' సదస్సులో చంద్రబాబు పాల్గొన్నారు. సదస్సులో 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీతింగ్' అనే అంశంపై సీఎం తన అభిప్రాయాలను వెల్లడించారు. సమ్మిట్ లో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ ఐటీ కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దటంలో చంద్రబాబు విజన్ ను ప్రెజెంట్ చేశారు. హైటెక్ సిటీగా మలిచిన తీరుపై వీడియో ప్రదర్శించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ను 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చేందుకు ప్రణాళికలు చేస్తున్నారంటూ ప్రజెంటేషన్ లో తెలిపారు. 1995 నుంచి హైటెక్ సిటీ నిర్మాణం, జీనోమ్ వ్యాలీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీల రాక లాంటి అంశాలను వీడియోలో ప్రస్తావించారు. ప్రస్తుతం క్వాంటం వ్యాలీ, ఏఐ పై ఏపీ ఫోకస్ పెట్టిందంటూ ప్రజెంటేషన్ లో పేర్కొన్నారు.

భవిష్యత్తులో హైదరాబాద్ ప్లస్ నగరంగా అమరావతి – ఏఐ, క్వాంటం వ్యాలీ పై ఫోకస్ : సీఎం చంద్రబాబు

పారిశ్రామిక రాష్ట్రంగా ఏపీ : అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న ఉమ్మడి ఏపీని పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఆర్థిక సంస్కరణల్ని అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. నాలెడ్జి ఎకానమీదే భవిష్యత్తు అని ఆలోచన చేసి టెక్నాలజీని ప్రోత్సహించి ఐటీని అందిపుచ్చుకున్నామని చెప్పారు. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్ నిర్మాణం చేశామని, మూడు దశాబ్దాలుగా ఆ ఫలితాలను ప్రత్యక్షంగా చూస్తున్నామని దీనిలో భాగంగానే ఐఎస్ బీని కూడా అందిపుచ్చుకున్నామని వెల్లడించారు. రాజకీయ కారణాల వల్ల ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయినా గతంలో తీసుకున్న నిర్ణయాల వల్ల తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయని గుర్తుచేశారు. 2024లో మళ్లీ ఏపీలో మేం అధికారంలోకి వచ్చే సమయానికి ఏపీ అంతా సర్వనాశనం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రాండ్ పోయింది, వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయన్నారు. విభజన కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదిలోగా పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. అభివృద్ధి కోసం ప్రోగ్రెసివ్ నిర్ణయాలు : ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడే పరిస్థితికి వచ్చిందని,

# మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్ : కూటమి మంత్రులు

మొదటి పేజి తరువాయి

ఉత్తరాంధ్రకు మరో మణిహారం: ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారని తెలిపారు. మొత్తం 1.05 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోందని 2029 కల్లా పూర్తి కానుందని వివరించారు. జూన్ లో భోగాపురం ఎయిర్ పోర్టు నుంచి సర్వీసులు ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారని ఎంపీ కలిశెట్టి తెలిపారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోయాడని దుయ్యబట్టారు. జగన్ కన్నతల్లిపైనే సొంత పత్రికలో తప్పుగా మాట్లాడించి వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సమాజం పట్ల, తల్లి, చెల్లి పట్ల కనికరం లేనివాడు నాయకుడిగా ఎలా రాణిస్తాడని నిలదీశారు. రాష్ట్ర ఆడబిడ్డకు అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీదిని ఎంపీ కలిశెట్టి పేర్కొన్నారు. విజయమ్మ అయినా మరే ఇతర మహిళ అయినా న్యాయం కావాలంటే అండగా నిలబడతామని తేల్చి చెప్పారు. స్వామివారి లడ్డూను అపవిత్రం చేసి



జగన్ మహాపాపం చేశాడని ఆరోపించారు. జగన్ లాంటివాడు సమాజానికి ప్రమాదమని, సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కలిశెట్టి వ్యాఖ్యానించారు. "ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారు. గత వైఎస్సార్సీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రాభివృద్ధికి గేమ్ ఛేంజర్ గా భవిష్యత్తులో నిలవబోతుంది"–అనిత,హోంమంత్రి "దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చింది. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారు. దాదాపు రూ. 1.5 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోంది. 2029వ సంవత్సరానికి ఈ ప్రాజెక్టు పూర్తి కానుంది"–కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం ఎంపీ యువతకు ఉద్యోగావకాశాలు: దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు అనకాపల్లి జిల్లాలో రేపు ప్రారంభిస్తారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. సుమారు లక్షా 35 వేల 964 కోట్ల వ్యయంతో నిర్మాణం కానున్న ఈ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అతిపెద్దదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్ష మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఉత్తరాంధ్ర అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విశాఖ త్వరలోనే వాణిజ్య నగరంగా మారుతుందని పెట్టుబడులు, పరిశ్రమలు భారీగా తరలివస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో సహా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరుకానునుండటం విశేషం.

# జైళ్లలో రద్దీపై సుప్రీంకోర్టు ఆందోళన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

మహిళా ఖైదీలతో పాటు వారితోపాటు ఉంటున్న చిన్నారుల భవిష్యత్తుపై ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో ఆయా చిన్నారులకు అందుతున్న విద్య, ఆరోగ్య సదుపాయాలపై స్పష్టత ఇవ్వాలని కోరింది. జైళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి తీసుకుంటున్న చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అమికస్ క్యూరీ అందించిన వివరాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు జైళ్లలో పాలనా సంస్కరణలు అనివార్యమని అభిప్రాయపడింది. ఈ విచారణను సమర్థంగా పరిగణనలోకి తీసుకోవడానికి తాజా సమాచారం అందుబాటులో ఉండటం అత్యవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు నమోదు చేసిన గణాంకాలు 2023 సంవత్సరానికి సంబంధించినవని తమ దృష్టికి తీసుకువచ్చినట్లు ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలోనే ఈ కేసు తదుపరి విచారణను మే 26కు వాయిదా వేసింది. "అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ అధికార పరిధిలోని అన్ని జైళ్లకు సంబంధించిన తాజా, సమగ్ర గణాంకాలతో కూడిన జైలు రికార్డులు పొందుపరిచాలి. ఈ అఫిడవిట్ లో ప్రతి జైలు వారీ సామర్థ్యం, మొత్తం ఖైదీల సంఖ్య, ప్రతి జైలులో అధిక రద్దీ శాతం, రద్దీని పరిష్కరించడానికి ప్రతిపాదించిన చర్యలు, మహిళా జైళ్ల వివరాలు, మహిళా ఖైదీలు, వారితో పాటు వచ్చే పిల్లలకు అందించే విద్యా, వైద్య సౌకర్యాలు, మంజూరైన జైలు సిబ్బంది సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీలు, వాటిని భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలు, అలాగే జైలు పరిపాలనకు సంబంధించిన అన్ని అనుబంధ అంశాలు ఉండాలి. 2026 మార్చి 1 నాటికి కటాఫ్ తేదీగా వివరాలను అందించాలి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మే 18 లోగా హోం సెక్రటరీతో అవసరమైన వివరాలతో కూడిన సమగ్ర అఫిడవిట్లను దాఖలు చేయాలి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అందిన అఫిడవిట్ల కాపీలను సుప్రీం కోర్టు రిజిస్ట్రీ, ఏర్పాటు చేసిన అమికస్‌కు పంపుతుంది. వారు అందించిన గణాంకాలు, సమాచారాన్ని పరిశీలించి అమికస్ క్యూరీ ఒక సమగ్ర నివేదికను తయారు చేస్తారు."

### సోషల్ మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు ఆందోళన

మరోవైపు మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన వీడియోలను ప్రజలు వెంటనే సోషల్ మీడియాల్లో పంచుకునే ధోరణి పట్ల సుప్రీం కోర్టు



శనివారం ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి చర్యలు పారదర్శక విచారణకు ముప్పుగా మారతాయని చెప్పింది. నిందితుల వీడియోలు, ఫొటోలను పోలీసులు సోషల్ మీడియాల్లో అప్‌లోడ్ చేసి, ప్రజల్లో పక్షపాత ధోరణిని సృష్టిస్తున్నారంటూ ఓ పిల్ దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.

# నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి



రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

### జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

### జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణాలివే..

నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

### ముఖ్య నేతల సమావేశం..

తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌పై ప్రభావం..?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

### ప్రత్యామ్నాయ దారి..

ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల సమీకరణలు పూర్తిగా మారిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అలిగితే పార్టీ అధిష్ఠానం (ముఖ్యమంత్రి లేదా టీపీసీసీ అధ్యక్షుడు) వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 25వ తేదీ లోపు ఆయనను శాంతింపజేస్తారా లేక ఆయన తన దారి తాను చూసుకుంటారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం

మొదటి పేజి తరువాయి

రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి : తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు. సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. – రేవంత్ రెడ్డి, సీఎం తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి.

### పంటల మార్పిడి చేస్తే బోనస్ :




పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్ పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి. ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్ లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్ పామ్ తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరు శనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2026-27 బడ్జెట్ లో పంటల బోనస్ కు మొత్తంగా రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది.

### రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది: మంత్రి తుమ్మల

ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..' తెలంగాణ వస్తె ప్రజల ఆశలు నెరవేరుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నట్టుగానే పక్కనే ఉన్న తపసుపల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు అందేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్ కు భూములిచ్చిన రైతులకు ఇంకా చాలా మందికి పరిహారం అందలేదు. ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన దుబ్బాక కు సాగు నీరు అందించాలని సీఎం కు విజ్ఞప్తి. గతంలో నేను ఎమ్మెల్యేగా పని చేసిన దుబ్బాక అభివృద్ధికి కృషి చేయాలి' అని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. ' రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎలాంటి వాతావరణం లో అయినా సాగు చేసే పంట ఆయిల్ పామ్. ఈ చుట్టుపక్కల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి. ఈ ఫ్యాక్టరీ నీ ఉపయోగించుకోవాలి. మాది రైతు రాజ్యం' అని ఆయన అన్నారు. 'ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. రైతును రాజు చేయడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నది. కొంతమంది గుంటనక్కలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల పక్షాన పనిచేస్తాం. సాధబైనామ సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.సిద్దిపేటలో పింక్ కలర్ చొక్కాలు వేసుకున్న పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మా టైం లో కట్టిణం అంటున్నారు.. మీరు తెల్ల కాగితాన్ని నల్లకాగితంగా చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక నిర్మించాం. ఒంటి నిండా విషం నింపుకున్న వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన పేదోడి సొంత ఇంటి కళ

మొహబ్బత్ నగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న

సర్పంచ్ రాజు నాయక్,ఉప సర్పంచ్ నల్లవోలు,ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు శివ యాదవ్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సుర్నాగంటి యాదమ్మ, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేశారు,ఈ కార్యక్రమానికి సర్పంచ్ వర్త్య రాజు నాయక్, ఉప సర్పంచ్ నల్లవోలు ఐఎన్టీయుసి శాఖ మండల అధ్యక్షుడు శివ యాదవ్,శ్రీనవాస్ రెడ్డి పాల్గొన్నారు.కార్యదర్శి మైథిలి , వార్డ్ సభ్యులు గోడుకొండ్ల అంజయ్య, యాట ప్రవల్లిక, సుర్నాగంటి రాణి, కేతావత్ మంజుల,ఆంగోత్ శ్రీను, కేతావత్ శ్రీనువాస్ ,కొర్ర శోభ, మాజీ ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీకాంత్ రెడ్డి,ఐఎన్టి యుసి మండల్ ప్రెసిడెంట్ జి శివ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు శేఖర్,హేమ్లు నాయక్, ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రగతి ప్రోగ్రెసివ్ ట్రస్ట్ అనాథ, నిరుపేదలకు వరం

మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న, తల్లి దండ్రులు లేని, నిరుపేద ప్రతిభ గల విద్యార్థులకు, ఐ ఐ టి చుక్క రామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతి ప్రోగ్రెసివ్ ట్రస్ట్ ప్రవేశ పరీక్షను టి యస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో యన్ టి ఆర్ చౌరస్తులోని యూనిక్ హై స్కూల్ లో ప్రవేశ పరీక్ష పేపర్ ను విడుదల చేసిన సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజం లో తన స్వార్థం పనిచేస్తున్న తరుణంలో సమాజంకోసం తపిస్తూ సమసమాజం కోసం పనిచేస్తున్న పీ పి టి వారిని అభినందిస్తూ తల్లి దండ్రులు తమ పిల్లలను సమాజం పట్ల బాధ్యతగా , విలువలతో కూడిన పౌరులుగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ వెంకట్ రత్నం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లా నుండి నిరుపేద తల్లిదండ్రులు లేని విద్యార్థుల కొరకు ఈ పరిక్ష నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లా నుండి 50 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, ఎంపికైన వారికి పి పి టి ద్వారా అన్ని స్థాయిలో విద్య పూర్తి అయ్యేవరకు పూర్తి ఖర్చులు భరిస్తుందని అన్నారు. 36 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో టి యస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యన్. బాబు రావు, కోటిపల్లి మండల అధ్యక్షుడు పి రామచంద్రయ, జిల్లా కమిటీ సభ్యులు జి రాములు, యూనిక్ హై స్కూల్ కరెస్పాండెంట్ తిరుమల్య పి పి టి ప్రతినిదులు బుచ్చి బాబు, సిద్దు తదితరులు, పాల్గొన్నారు.

## మధుర నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని జిహెచ్ఎంసి 57వ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలోని అల్మాస్గూడ మధుర నగర్ కాలనీ ఫేజ్--3లో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, "ఎక్కడ వేసిన గొంగడి అక్కడే" అన్నట్టుగా పనులు ముందుకు సాగడం లేదని విమర్శించారు. మంత్రులు వేసిన శిలాఫలకాలు శిలాఫలకాలుగానే మిగిలిపోయాయని, కానీ పనులు మాత్రం ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. కాలనీలలో మిగతా అన్ని డివిజన్లో దోమల సమస్య తీవ్రంగా ఉందని, కనీసం ఈ ప్రభుత్వం మున్సిపల్ శాఖ మున్సిపల్ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి, పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని వగింగ్ కూడా సరిగా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇకనైనా ప్రజా సమస్యలు పట్టించుకోని సమక్షాన నిలబడాలని ఈ ప్రభుత్వానికి హితువు పలికారు, ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ సమ్ రెడ్డి సప్న వెంకటరెడ్డి , పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, తుఫాన్ రెడ్డి , కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపైద కఠిన చర్యలు 04 ట్రాక్టర్లు స్వాధీనం



**విజేత కృష్ణ :** కృష్ణ మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 04 ట్రాక్టర్లను కృష్ణ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా గుడెబల్లూరు శివారులో పట్టుకున్నారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎఎస్ఐ యాదయ్య తెలిపారు మరియు ముడుమాల్ చెక్పోస్ట్ ఓంకారం ఆశ్రమం దగ్గర అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కృష్ణ నది ఇసుక కు ఎలాంటి అనుమతులు ఉండవు అని ఎవరు కూడా నది నుండి ఇసుక తరలించ వద్దు అని ఎఎస్ఐ యాదయ్య తెలిపారు

## కేఎల్ఆర్ కృషితో మొహబ్బత్ నగర్ గ్రామంలో ఐమాక్స్ లైట్లు

గ్రామ సర్పంచ్ వర్త్య రాజు నాయక్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో గ్రామ సర్పంచ్ రాజు నాయక్ , ఆధ్వర్యంలో గ్రామంలో పది లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్స్ వేయించడం జరిగింది, సర్పంచ్ , మాట్లాడుతూ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు కె ఎల్ ఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామానికి 10 లక్షల రూపాయలు నిధులు విడుదల చేసినందుకు సర్పంచ్, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్ , ఉప సర్పంచ్ నల్లవోలు , ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శివ యాదవ్ , శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మైథిలి వార్డ్ మెంబర్లు గోడుకొండ్ల అంజయ్య, యట ప్రవలిక, సున్నగంటి రాణి, కేతవత్ మంజుల, ఆంగోత్ శ్రీను, కేతవత్ శ్రీనివాస్, కుర్ర శోభ, శ్రీకాంత్ రెడ్డి, మాజీ వాడి సభ్యులు శేఖర్,, హేమ్లా నాయక్, ముజల్ ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయ,తదితరులు పాల్గొన్నారు

## మహేశ్వరంలో ప్రతి ఇంటికి మంచినీళ్లు అందిస్తాం

వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ మునగపాటి నవీన్







**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో వేసవి కాలంలో మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మంచినీటి సమస్య పునరావృతం కాకుండా చేసి ప్రతి ఇంటికి మంచినీళ్లు అందించాలనే దృఢసంకల్పంతో 12వ వార్డు పరిధిలోని బీరప్ప గుడి ప్రక్కన ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ వద్ద నూతన బోరును వేయించి ప్రారంభించిన గ్రామం సర్పంచ్. మునగపాటి నవీన్ ,అక్కడే నూతనంగా నిర్మించ తలపెట్టిన డ్వాక్రా బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, కాకి పరమేష్, ఆకుల వీరబాబు, రుకేశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాడమోని ప్రభాకర్, సున్నం కృష్ణ, అవులకాడి శ్రీశైలం, గాజుల శ్రీశైలం, మోతే కృష్ణ, మాద్గుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలగోని రమేష్ గౌడ్ కు ఆత్మీయ పరామర్శ





**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, గౌడ సంఘం నాయకులు బాలగోని రమేష్ గౌడ్ తల్లి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం బీసీ సంక్షేమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, గోపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసగాని అశోక్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకుడు చాగంటి రమేష్ లు ఆత్మీయంగా పరామర్శించి, ఓదార్చారు. మృతురాలు కీ:శే: సరోజన పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమెకు స్వర్గలోక ప్రాప్తిరస్తు కలగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు కంకటి రాజవీరు గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎరుకల గణపతి తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం మొగుళ్లపల్లి,టేకుమట్ల,చిట్యాల మండల కేంద్రాలలోని రైతు వేదిక, ఎమ్.ఆర్.సి భవనం,ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొగుళ్ళపల్లి మండలంలో 53 మంది లబ్ధిదారులకు 14,48,000 /- రూపాయల విలువ గల చెక్కులను,టేకుమట్ల మండలంలో 49 మంది లబ్ధిదారులకు 11,89,000/- రూపాయల విలువ గల చెక్కులను, చిట్యాల మండలంలో 63 మంది లబ్ధిదారులకు 18,23,000/- విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం లాంటిదని,అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజల పక్కనే నిలుస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చర్యలు తీసుకుంటామని,ఎవ్వరూ నష్టపోకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని, భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేయడం కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 33వ వార్డు కౌన్సిలర్ అనిల్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన 5వ వార్డు కౌన్సిలర్ స్రవంతి శ్యామ్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 33వ వార్డు కౌన్సిలర్ అనిల్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని 5వ వార్డు కౌన్సిలర్ వి స్రవంతి శ్యామ్ రెడ్డి ఆదివారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వి శ్యామ్ రెడ్డి మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులతో అనిల్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనిల్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మల్లారెడ్డి శ్రీనివాస్, అనిల్ భాస్కర్ రెడ్డి, మధుకర్, భరత్ రెడ్డి, యాదయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



**విజేత గజ్వేల్ :** క్రీడలు మనసిక ఉల్లాసానిస్తాయని బుద్ధ నాగరాజు అన్నారు. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ క్రీడాకారులకు బుద్ధ నాగరాజు చొరువతో కలెక్టర్ వెంకటనర్సింహారెడ్డి మూసీ రివర్ ఎండీ ఈవిఎన్ క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ బాల్ నారాయణ , బుద్ధ సత్యం, క్రీడాకారులు బత్తిని శ్రీనివాస్, పనగట్ల వంశీ, భాస్కర్, ప్రశాంత్, ఉగ్గి సందీప్ ,వంశీ, కన్ని తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్యకు తలంబ్రాలు అందించిన రాజమౌళి దంపతులు

గోటి తలంబ్రాల్లో రామకోటి రామరాజు కృషి అమోఘం

గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



**విజేత గజ్వేల్:** భద్రాచల సీతారాముల కల్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో ఆదివారం నాడు గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి అనసూయ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు అందజేసి రామభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల రామయ్య కళ్యానానికి చేరడం మా అదృష్టం అన్నారు. ఈసారి తెలంగాణ రాష్ట్రం నుండి 3 క్వింటాల్ల గోటి తలంబ్రాలు అందించాలన్న రామకోటి రామరాజు సంకల్పం గొప్పదని కొనియాడారు. తెలంగాణకు గోటి తలంబ్రాలను పరిచయం చేసింది రామకోటి రామరాజుజె అని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు

## చాకలి రమేష్ కూతురుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన 5వ వార్డు కౌన్సిలర్ వి స్రవంతి రామ్ రెడ్డి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కు చెందిన చాకలి రమేష్ కూతురి పుట్టినరోజు సందర్భంగా వారిని కలిసి 5వ వార్డు కౌన్సిలర్ వి స్రవంతి శ్యామ్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ, భవిష్యత్తులో ఉన్నత విద్యనభ్యసించాలని అన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిత్రుని మరణం కలిచివేసింది మానవత్వం నిలబెట్టిన స్నేహితులు



**విజేత గజ్వేల్ :** ప్రజ్ఞాపూర్ కు చెందిన బత్తుల కరుణాకర్ ఆకస్మిక మరణం ఆయన కుటుంబానికే కాకుండా స్నేహితులను కూడా తీవ్రంగా కలచివేసింది.ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే కరుణాకర్ లేని లోటు తీరనిదిగా మిగిలిపోయిందని స్నేహితులు భావోద్వేగంతో తెలిపారు. ప్రజ్ఞాపూర్‌కు చెందిన 2001-2002 టెన్త్ విద్యార్థులుగా కలిసి చదివిన స్నేహితులు ఈ విషాద సమయంలో ఒక్కటయ్యారు.ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించిన స్నేహితులు కలిసి రూ.20,500 ఆర్థిక సహాయం అందజేశారు.మృతునికి ఒక కుమారుడు ఒక కూతురు ఉండగా కుటుంబ బాధ్యత మొత్తం ఆయన భార్యపై పడిన నేపథ్యంలో ఈ సహాయం కొంత మేర ఉపశమనం కలిగించిందని తెలిపారు.ఈ సహాయ కార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులు సోదరుడు మహేందర్ పాల్గొని స్నేహితుల ఈ మానవతా కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు.తమ కుమారుడు లేని లోటును ఎవరూ తీర్చలేనప్పటికీ ఇలాంటి సమయంలో అందరూ కలిసి అండగా నిలవడం కొంత ధైర్యం ఇస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బింగి స్వామి, ధార రమేష్, ఎక్కల దేవి, కనకయ్య యాదవ్, కొలుపుల హనుమంతు, ఎండి యూనిస్, ఎండి గౌస్ పాషా, పెరక శ్రీనివాస్, కరుణాసాగర్, అక్బర్ బాషా తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరుణాకర్ మా మధ్య లేకపోయినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయి. ఆయన కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటాం అని తెలిపారు. స్నేహితుల ఈ ఐక్యత సహానుభూతి సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ మానవత్వం ఇంకా బతికే ఉందని మరోసారి నిరూపించారు.

# బీఆర్ఎస్ ఉద్యమకారుల విస్తృతస్థాయి సమావేశం





**విజేత ఖమ్మం ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుల సదస్సు జరిగింది. ఈ సదస్సు ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు పాల్గొని తమ విలువైన సలహాలు సూచనలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు భవిష్యత్తు కార్యాచరణని సిద్ధం చేసుకోవడం కోసం భవిష్యత్తు ఉద్యమానికి ఒక బలమైన పునాది వేయడం కోసం జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం 22 మందితో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ యొక్క కమిటీలో జిల్లా ఉద్యమకారుల కోఆర్డినేషన్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా డోకుపర్తి సుబ్బారావు,జిల్లా ఉద్యమకారుల ఫోరం కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ గా బొమ్మర రామ్మూర్తి,కో కన్వీనర్ గా పగడాల నరేందర్, జిల్లా సమన్వయకర్తగా లింగనబోయిన సతీష్ పేర్లను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. వీరితోపాటు 22 మందిని ఐదు నియోజకవర్గాల పరిధిలో 22 మంది ఉద్యమకారులను ఈ యొక్క కమిటీలో చేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రేపు జిల్లా కలెక్టకలిసి వినతి పత్రం అందజేయాలని ఈ యొక్క సమావేశం తీర్మానం చేయడం జరిగింది. ఈ ముఖ్య తీర్మానంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నెరవేర్చాలని ఒక తీర్మానం చేయడం జరిగింది. కేసులతో సంబంధం లేకుండా జైల్లో సంబంధం లేకుండా ఎఫ్ఐఆర్లతో సంబంధం లేకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిజమైన తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చే 250 గజాల స్థలము ఇల్లు కట్టుకోవడానికి పది లక్షల రూపాయలు అలాగే అమరవీరులకు ఇచ్చే 25 వేల రూపాయలు పెన్షన్ వెంటనే విడుదల చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశం నడుస్తుంది ఈ యొక్క ఏదైతే ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత తీసుకొచ్చి ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఐక్యతతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఉద్యమకారులు అందరు కలిసి వివిధ సంఘాలు సహకరిస్తే వారిని కూడా కలుపుకొని ముందుకు పోవాలని ఒక తీర్మానం చేయడం జరిగింది. వివిధ దశలవారీగా తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ పార్టీలో పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలంటే ఈ ప్రభుత్వంపై బలమైన పోరాటం చేయాలని ఈ యొక్క సమావేశం అభిప్రాయపడ్డది జరగబోయే వివిధ రకాల పోరాటాలకు ఉద్యమాలకు జిల్లా పార్టీ నుండి రాష్ట్ర పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా మాకు హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిచ్చాల తిరుమలరావు, నెల్లూరి అచ్యుత రావు,మందడపు శంకర్రావు, రంజాన్, బాలకృష్ణ,బురాన్ ,అసిఫ్,కోడిరెక్క ఉమ,పోతురాజు రమాదేవి,నాగుల్ మీరా,ధనమ్మ,గ్లోరి,మరియ,పునుకుల కోటేష్, మిట్టపల్లి రవి,దరిపల్లి వీరబాబు,జడల కళ్యాణ్,చందు,గుంటి పుల్లయ్య,గాలి రాము,ఆయూబ్ పాషా,జగదీష్,చందు నాయక్, శంకర్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# నాగసానిపల్లి వ్యవసాయ భూములను బ్లాక్ లిస్ట్ నుండి తొలగించాలి

## 24 న కలక్టరేట్ ముందు చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలి

## సిపిఎం నాయకులు మల్లేశం డిమాండ్



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం నాగసానిపల్లి శివారులోని ఘనపురం ఆనకట్ట ముంపు రైతుల వ్యవసాయ భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ మల్లేశం, కె మల్లేశం లు డిమాండ్ చేశారు. ఈ నెల 24 న కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్నా ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి శివారులోని ఘనపురం ఆనకట్ట బ్యాక్ వాటర్ పరిధిలోని రైతుల భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని సి.పి. ఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.మల్లేశం, కే.మల్లేశం లు ప్రభుత్వాన్ని కోరారు. 2015 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపుకు నిధులు విడుదల చేసి భూ సేకరణ ప్రక్రియ ప్రారంభించిందన్నారు. పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లి, కొడపాక, శేరిపల్లి శివారుల్లో భూసేకరణ చేసిందన్నారు. నాటి ప్రభుత్వం కొడపాక, శేరిపల్లి గ్రామాల రైతులకు పరిహారం చెల్లించదని తెలిపారు. కానీ నాగ్సానిపల్లి రైతులకు పరిహారం చెల్లించలేదన్నారు. భూములను బ్లాక్ లిస్టు లో పెట్టిన ఫలితంగా రైతులకు బ్యాంక్ రుణాలు రావడం లేదన్నారు. అత్యవసర పరిస్థితులో అమ్ముకునే అవకాశం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఆదివావరం సిపిఎం ప్రతినిధి బృందం గ్రామాన్ని సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నామని తెలిపారు. రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. నాటి ప్రభుత్వం పూర్తి నిధులు విడుదల చేయకపోవడంచే కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఆనకట్ట కింద బెడ్ వేశారు, అరకొర నిధులతో ఆనకట్ట ఎత్తు పెంచలేదని తెలిపారు. రైతులకు పరిహారం చెల్లించకపోవడం,బ్లాక్ లిస్టులో పెట్టడం వల్ల అప్పులు చేసిన రైతులు ఇప్పటికే ఆ బెంగ తో ముగ్గురు రైతులు చనిపోయారని అన్నారు. భూములు ఇచ్చిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. తక్షణమే రైతుల భూములను బ్లాక్ లిస్టు నుండి తొలగించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అన్ని రకాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి 24 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

## డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

## మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**విజేత ఖమ్మం ప్రతినిధి :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు మోసం.. బడ్జెట్ పూర్తిగా గోల్మాల్: బీఆర్ఎస్ నేతల విమర్శలు





**అక్షర విజేత,దుండిగల్ :-** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలు, 11 డిక్లరేషన్లు పూర్తిగా మోసమేనని బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తాజాగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజలను మభ్యపెట్టే అంకెల గారడీ మాత్రమేనని, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ అని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని శంభీపూర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ మాట్లాడుతూ,“ఇంత దగాపూరితమైన బడ్జెట్ను దేశ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు” అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు, కూల్చివేతల పాలనగా మారిందన్నారు. రైతులు, మహిళలు, పేదలు ఏ వర్గానికీ ఈ బడ్జెట్లో న్యాయం జరగలేదని విమర్శించారు. రైతు భరోసా పెంపుపై స్పష్టత లేకపోవడం, మహిళలకు నెలకు ?2500 సహాయం అమలు కాకపోవడం, యువతకు ఉద్యోగాల హామీలు నిలబెట్టుకోకపోవడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. వృద్ధులకు ?4000, వికలాంగులకు ?6000 పెన్షన్ ఇస్తామన్న హామీలను కూడా ప్రభుత్వం విస్మరించిందన్నారు. దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు మాట్లాడుతూ, ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇది తీరని ద్రోహమని విమర్శించారు. పిఆర్సి, పెండింగ్ డీఏలపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం ఉద్యోగులను నిరాశకు గురిచేసిందన్నారు. మాజీ సర్పంచ్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ, హైదరాబాద్ను విభజించే ప్రయత్నం జరుగుతోందని, కొత్త కార్పొరేషన్లకు నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. తాగునీటి సమస్యలపై కూడా ఎలాంటి చర్చ లేదని విమర్శించారు. మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, గొల్ల కురుమలకు ప్రత్యేకంగా ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, “దగాకోరు ప్రభుత్వానికి ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారు” అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కాలేదని, మూడు బడ్జెట్లలో కూడా బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, పేదలకు ఇళ్లు---ఏ అంశంలోనూ స్పష్టత లేదన్నారు. నోట్ల కట్టలతో అధికారం తెచ్చుకున్న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో కూడా ఏం మాట్లాడాలో అతనికి తెలవదు మరియు అతను ఒక అపరిచితుడు అని చెప్పారు . ఇంతటి దరిద్రుడు మన ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టం, ఈరోజు మనం చూసుకుంటే ఒక్క వర్గానికి గాని ప్రభుత్వం మొత్తం మోసం చేస్తుంది. తాండాలను గ్రామపంచాయతీ లుగా చేసిన ఘనత మా కేసీఆర్ గారిది, మళ్లీ వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, తెలంగాణ దేవుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని చెప్పారు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల గారిడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మరియు మహిళలు పేదలు నిరుద్యోగులను వంచిన బడ్జెట్ అని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములకు కేటాయింపులు లేవు, అవినీతి ప్రాజెక్టులకు మాత్రం భారీ నిధులు కేటాయించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ చేయలేదు, పేద ప్రజలకు ఇల్లులు ఇవ్వలేదు, రైతులకు రైతు భరోసా లేదు, మహిళలకు మహిళ పథకాలపై స్పష్టం లేదు, గత ఏడాది జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ప్రజలకు మోసం చేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలపై కూడా స్పందన లేదు, ఆరోగ్య పథకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు, ఈ బడ్జెట్ ఉద్యోగులను పెన్షనర్లను పూర్తిగా నిరాశపరచిందన్నారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు కార్మికులకు ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందన్నారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్ధాలు మోసాలతో నిండి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# మస్జిద్ ఈ మహమ్మదీయ మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మతసామరస్యానికి ప్రాధాన్యత ఇస్తూ బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆదివారం జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధిలోని 2 బిహెచ్కె సముదాయం వద్ద గల మస్జిద్ ఈ మహమ్మదీయ మస్జిద్‌ను సందర్శించిన ఆయన, ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల్లో మతసామరస్యం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కలిసికట్టుగా ఉంటేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొనడం అత్యంత అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, శంభీపూర్ క్రిష్ణ, గోపాల్ రెడ్డి,మస్జిద్ కమిటీ సభ్యులు రహత్ అలీ,అబ్దుల్ హాఫీజ్, షేక్ అక్రమ్, అబ్దుల్ ఖాదర్,రహీం,జిలాని, గౌస్ మహబూబ్ ,షేక్ ఫెరోజ్, బిహెచ్కె సముదాయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సింగనమలై ఎమ్మెల్యే బండారి శ్రావణిశ్రీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండగళ్ల శేఖర్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా సింగనమలై ఎమ్మెల్యే బండారి శ్రావణి శ్రీ నీ వారి నివాసంలో తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండగళ్ల శేఖర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగనమలై ఎమ్మెల్యే బండారి శ్రావణిశ్రీ కొండగళ్ల శేఖర్ తో మాట్లాడుతూ తమ్ముడు బాగున్నావా అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా కొండగళ్ల శేఖర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సింగనమలై ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఫోటోను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా కొండగళ్ల శేఖర్ మీడియాతో మాట్లాడుతూ, సింగనమలై ఎమ్మెల్యే బండారి శ్రావణిశ్రీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవిస్తూ, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. బండారి శ్రావణిశ్రీ మంచి మనసున్న నాయకురాలని, ఆమె పేద ప్రజలకు న్యాయం చేసే మనసున్న నాయకురాలని కొనియాడారు.

# ప్రభుత్వ నిర్బంధాలకు భయపడం

## చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్





**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నమోదైన కేసులో బెయిల్‌పై విడుదలైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ వెంకటస్వామి కక్షపూరితంగా 25 మంది బీఆర్ఎస్ నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని, బయటకు వచ్చాక కూడా స్టేషన్ల చుట్టూ తిప్పుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. ఈ నెల 24లోపు మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించినా, ప్రభుత్వం ఫైలును ఎలక్షన్ కమిషన్‌కు పంపకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. 22 వార్డుల్లో 14 వార్డులు గెలిచిన బీఆర్ఎస్ సిపిఐ ను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, అధికారం ఉందని కౌన్సిలర్లను అడ్డుకొని రాళ్లు వేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడకపోతే పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో కలిసి గవర్నర్‌ను కలుస్తామని, మళ్ళీ హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. కౌన్సిల్ ఎన్నిక ఎప్పుడు జరిగినా క్యాతనపల్లి చైర్మన్ పీఠం బీఆర్ఎస్, వైస్ చైర్మన్ పదవి సిపిఐ అభ్యర్థులదే అని సుమన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి, ఖానాపూర్, మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పి,కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం వాలిబాల్ టోర్నమెంట్ సీజన్- 2

## విన్నర్ కు రూ 25000-రన్నర్ కు రూ 15000

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన

## సొసైటీ మాజీ,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్







**విజేత తాండూరు :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల సిపిఎస్ స్కూల్ నందు ఆదివారం కీ.శే.శ్రీ పి. కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ సీజన్ 2 ను సొసైటీ మాజీ, వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ మాజీ,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. కీర్తిశేషులైన మా తండ్రి పి, కిషన్ ప్రసాద్ వారి జ్ఞాపకాలను సజీవంగా ఉండాలని ముఖ్యంగా యువత చదువుతోపాటు క్రీడాలపై దృష్టి సాధించాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని. ఈ వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈటోర్నమెంట్లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. విజేత జట్టుకు విన్నర్ ప్రైస్ 25 వేల రూపాయలు, రన్నర్ ప్రైస్ 15000 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, ఏఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ అనుప్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, శ్రీకాంత్ , హనుమంతు శంకర్ ప్రసాద్, వేదం, సేవ్య నాయక్, రాము, నరేష్, జగదీష్ షేక్ సైబన్, అస్లాం, క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



**విజేత, దేవరకొండ :** స్థానిక దేవరకొండ జంగాలకాలనీ కి చెందిన ప్రవీణ్ కుమార్ కూతురు దువ్వ భావన 5 సంవత్సరాలు అనే చిన్నారి కి గత 15 రోజుల క్రితం ఆపేండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. కడుపులో మొత్తం ఇన్ఫెక్షన్ అవ్వడం తో పేగు బయటికి పెట్టడం జరిగింది. చిన్నారికి ఖర్చుతో కూడుకున్న వైద్యం కావడంతో పాప తండ్రి ప్రవీణ్ కుమార్ మన హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సహాయం కోరడం జరిగింది. మన హెల్పింగ్ అసోసియేషన్స్ మిత్రులు వారి ఇంటికి వెళ్లి పాపను చూసి 10 వేల రూపాయలు సహాయం అందించడం జరిగింది. బాధితులు హెల్పింగ్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు

# కొండిగారి రాములు సేవలు మరువలేనివి

రాములు నిజం అయినా కమ్యూనిస్టు వాది, నియోజకవర్గం అభివృద్ధి వాది.

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వేష్ణవి గార్డెన్ లో జరిగిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండి గారి రాములు దశదిన కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పులమల వేసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే కొండి గారి రాములు సేవలు రెండు సార్లు గెలిచి నియోజకవర్గంని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు అతని సేవలు మరువలేనివి అని, అతను చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయనిఅన్నారు. ఒక కమ్యూనిస్టు వాదిగా ఎల్లప్పుడూ నియోజకవర్గం అభివృద్ధి కోరుకున్నారని వారన్నారు. రానున్న రోజులలో మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు ఇబ్రహీంపట్నం 12వ వార్డ్ కౌన్సిలర్ కొండి గారి తిలక్, కిరణ్ కుమార్ లను పరామర్శించి వారికి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్, బిఆర్ఎస్వి నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ భరత్ కుమార్, వైస్ చైర్మన్ ఎండి.సుల్తాన్, మాజీ కౌన్సిలర్లు ఆకుల సురేష్, మలేష్ యాదవ్, ముత్యాల చిన్న, మడుపు శివ సాయి, బిట్టు ప్రవీణ్, ఎండీ ఝనీ, కరుణాకర్ రెడ్డి, రాము, జంగయ్య, నల ప్రభాకర్, పి.మైసయ్య, చిన్న నాయక్, కొండ్రు మహేష్, యాచారం నరేష్ సిహెచ్.వీరేష్ ముదిరాజ్, నాగరాజు, దేవేందర్ గౌడ్, నిరంజన్, యంపల్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన సెంట్రింగ్ మేస్త్రిలు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలోని పిడిచేడ్ గ్రామానికి చెందిన చౌదర్ పల్లి రాజు అకాల మరణం చెందడంతో ఆదివారం నాడు రాజు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆదర్శ సెంట్రింగ్ మేస్త్రీల యూనియన్ సభ్యులు సిద్దిపేట జిల్లా యూనియన్ అధ్యక్షులు కప్ప చంద్ర కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో , యూనియన్ సభ్యులు మన్నె నర్సింలు,గడ్డం స్వామి, మల్లేశం,గోవిందం కన్నయ్య,సూరారం రాజు,సిద్దిరాల యాదగిరి, హేమా కనకయ్య, బుడిగే నర్సింలు, శివులు,బోయినీ నర్సింలు, తిగుల్ సురేష్,బుడిగే నరేష్,మద్దూరి బాబు తదితరులున్నారు

# గణపతి దేవాలయంలో ఘనంగా 108 చాలీసా పారాయణం



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని గణపతి దేవాలయం ప్రాంగణంలో హనుమాన్ స్వాములు పూజారులు ఆర్ సతీష్, రవి గురు స్వాముల ఆధ్వర్యంలో లో కళ్యాణార్థం 108 చాలీసా పారాయణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేజావత్ రామకృష్ణ, తిరుపతి రెడ్డి, వి కృష్ణమూర్తి చారి, రంగు నరేష్, పి రాజేష్, గోగు శ్రీనివాస్, ఎం రాజేంద్రప్రసాద్, కారుణాకర్, జి సాయినాథ్ రెడ్డి, పి రోహిత్, సంజీవరెడ్డి, సంజీవ్, వి కుమార్,ఎస్ రమేష్,హరీష్, భక్తులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి!

గుండ్లపల్లి గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఆవుల రాజిరెడ్డి!!



**విజేత, శివంపేట :** శివ్వంపేట మండల కేంద్రంలోని గుండ్లపల్లి గ్రామంలో సీసీ (కాంక్రీట్) రోడ్ల నిర్మాణానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సిసి రోడ్ల శంకుస్థాపన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని అన్నారు.గుండ్లపల్లి గ్రామ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా రాకపోకలు సులభమవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తగ్గుతాయని,ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో పరిశుభ్రత పెరగడంతో పాటు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల సహకారం అవసరమని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మమత నర్సింలు,శివ్వంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,లక్ష్మీకాంతం,దంతాలపల్లి సర్పంచ్ మమత ఆంజనేయులు,గోమారం సర్పంచ్ హైమావతి ఆంజనేయులు, దొంతి శ్రీనివాస్,వార్డు సభ్యులు, వినోద్, సత్యనారాయణ,దత్తు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# దళిత జర్నలిస్టులపై దాడి చేసిన

వారిని కఠినంగా శిక్షించాలి

షాబాద్ మండల పరిధిలో జర్నలిస్టులపై దాడి చేసిన వారిని రిమాండ్ కు తరలించాలి"

ఏప్రిల్ 4న షాబాద్ మండల కేంద్రంలో నిరసన ర్యాలీలో జర్నలిస్టు సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలి"

తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు

బూర రమేష్ గౌడ్

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలపరిధిలోదళిత జర్నలిస్టులపైవరుసగాజరుగుతున్న దాడులను తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు బూర రమేష్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో దళిత జర్నలిస్టులపై ఎక్కడ దాడులు జరిగిన సహించేది లేదన్నారు. గత నెల 25న షాబాద్ మండల పరిధిలోజర్నలిస్టుల వరుసదాడులకు పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేసిన ఇప్పటివరకు అరెస్టుచేసిరిమాండ్ కు తరలించకపోవడంలో ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రయత్నించారు.బాధితులకు అండగానిలవాల్సినపోలీసులు దోషులకుఅండగానిలుస్తూ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయటంఏమిటని ఆయన ఈ సందర్భంగా పోలీసులను ప్రశ్నించారు.ఇప్పటికైనా దళిత జర్నలిస్టులపై దాడికి పాల్పడిన దోషులను రిమాండ్ కు తరలించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిచో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు.ఏప్రిల్ 4వ తేదీన షాబాద్ మండల కేంద్రంలో చేపట్టే ర్యాలీని జర్నలిస్టు సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్యని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు,జర్నలిస్టుసంఘాలు ఈ దాడులను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు,జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు చట్టం చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# బడ్జెట్ అంతా డోల్ల ఆరు గ్యారెంటీల అమలు పై చిత్తశుద్ధి కనబర్చాలి"

మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒట్టి డోల్ల బడ్జెట్ అని ఏద్దేవా చేసిన మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. అదే విదంగా సబ్బండ వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ బడ్జెట్ తో ప్రజలకు వెన్ను పోటు పొడిచారని ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు అనంతరం మాజీ శాసనసభ్యులుగండ్ర మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ కోసం ప్రజలు ఎంతోఆశతోఎదురుచూస్తుంటారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేసి, రైతాంగానికి అపూర్వమైన పథకంగా రైతుబంధును ప్రవేశపెట్టారు.అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారుని అన్నారు .అయితే, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు భిన్నమైన పాలన అందిస్తామని చెప్పి, “ఆరు గ్యారెంటీలు” పేరుతో హామీలు ఇచ్చిందిన్నారు.గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేసి ప్రజల్లో విశ్వాసం కల్పించింది తెలియజేశారు.ఆ విశ్వాసంతోనే ప్రజలు ఓటు వేసి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారు.ఏ ప్రభుత్వానికైనా ఐదేళ్ల కాలంలో ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వం ఇప్పటికే మూడు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టింది. అంటే దాదాపు 60% పదవీకాలం పూర్తయిందిఅన్నారు. అధికారంలోకి వచ్చే ముందు 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని,వాటికి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారు అని అన్నారు.మొట్ట మొదటి క్యాబినెట్ సమావేశంలోనే ఈ పథకాలకు చట్టబద్ధత తీసుకువచ్చినట్టుగా చెప్పినా, అది కేవలం నాటకంగా మిగిలిపోయింది.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారు అని సందర్భంగా తెలిపారు.ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రజలు ఎంతో ఆశ పెట్టుకున్నారు.కానీ ఆ ఆశలు అన్నీ నిరాశలయ్యాయి అన్నారు.గత సంవత్సరం కంటే కూడా ఈసారి పథకాలపై నిధుల కేటాయింపులు తగ్గడం ఆందోళన కలిగించే విధంగా ఉందన్నారు.ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి గత ఏడాది కేటాయించిన నిధులతో పోలిస్తే ఈ సంవత్సరం కేటాయింపులు సరిపోలడం లేదు అన్నారు.ఎన్నికల సమయంలో ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రజా ప్రతినిధులు,ఇప్పుడు ఆ హామీలను నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదు. రైతులకు రైతుబంధు ఇస్తామని పదేపదే చెప్పినా, అది కూడా ఆలస్యం అవుతోంది అన్నారు.

**గతంలో కేసీఆర పాలనలో రైతులకు నాట్లు వేయక ముందే రైతు బంధు అందేది అన్నారు.**

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం మహిళలకు ఇచ్చిన హామీలు కూడామహాలక్ష్మీ పథకం కింద ప్రతి మహిళకు ?2500 ఇస్తామని చెప్పారు. కానీ ఈ బడ్జెట్‌లో దాని గురించి ఎలాంటి ప్రస్తావన లేదు అన్నారు. తులం బంగారం,ఆడపిల్లలకు స్కూటీ వంటి హామీలు కూడా కనిపించడం లేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మార్పులు చేసి,ప్రజలకు ఇచ్చిన హామీలను ఎఅఅమలు చేయడానికి తగిన నిధులు కేటాయించాలి. ఆరు గ్యారెంటీల అమలు కోసం చర్యలు తీసుకోవాలి. ప్రజల యవిశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక శాసన సభా సభ్యుడు కూడా ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేసి, ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.

# గంగారం ఎక్స్ రోడ్డు కొయ్యూరులో పిఎంపీఎల్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు







**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మంథని నియోజకవర్గం లోని గంగారం ఐ రోడ్డు కొయ్యూరు లో పుట్ట లింగమ్మ జ్ఞాపకార్థం కుంభం మహేష్,వేముల శ్రీశైలం,మంథని లక్ష్మణ్ రావు,బుర్ర నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుట్టమదన్న ప్రీమియర్ లీగ్ సీజన్ - 1 క్రికెట్ టోర్నమెంట్ ను జ్యోతిప్రజ్వలనచేసిప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్రవెంకటరమణారెడ్డి ,మంథని మాజీ శాసనసభ్యులు పుట్టమధు,రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కారం చిన్నదే అయిన తీరని నీటి సమస్య







**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి లో గల డబుల్ బెడ్ రూం ఇళ్ళల్లో నెలకొన్న మంచినీటి సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి నీటి సమస్య తో డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయము తెలవగానే మాజీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్లను సందర్శించారు. ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలోనే మంచి నీటి కోసం తగు చర్యలు చేపట్టడం జరిగిందని అయితే కాంగ్రెస్ పభుత్వ హయాంలో పనులు సకాలంలో జరుగక పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. మంచి నీటి సమస్యను తీర్చడానికి తగు సదుపాయాలు ఉన్నప్పటికీ ఎందుకు సమస్యను పరిష్కరించడం లేదంటూ ప్రశ్నించారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ ప్రజలు పడుతున్న ఇబ్బందులూ పరిష్కారం కావడం లేదంటే ప్రస్తుత శాసనసభ్యుని పని తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవ చేశారు. మున్సిపల్ కమీషనర్ తో ఫోన్ లో ఫోన్లో మాట్లాడిన మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజల మంచినీటి సమస్యను త్వరితగతిన పరిష్కారం చేయాలని లేనట్లయితే తన సొంత ఖర్చులతో ప్రజల మంచినీటి సమస్యను తాను పరిష్కరిస్తానని ఇక్కడి ప్రజలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర హామీ ఇచ్చారు.

# ఇల్లంతకుంట రామయ్య కు గోటి తలంబ్రాలు అందించిన శ్రీ రామదాసు భక్తమండలి



**విజేత,గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ ఆధ్వర్యంలో ఈనెలలో 27/03/2026 శ్రీరామనవమి సందర్భంగా ఇల్లంతకుంట దేవాలయంలో జరగబోయే సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం కొరకు కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు.శ్రీ రామదాసు భక్త మండలి చెల్పూర్ అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి సేంద్రియ పద్ధతిలో పలుమార్లు పూజలు జరిపి పండించిన వరి ధాన్యాన్ని భక్తులతో అత్యంత నియమ నిష్ఠలతో గోటితో ఒలిపించి గత పది సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారు.ఆ రామయ్య సేవలో ఈసారి ఇల్లంతకుంట ఆలయ చైర్మన్ సమక్షంలో ఆలయ వేద పండితులకు తలంబ్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామదాసు భక్త మండలి సభ్యులు రామదాసు తిరుపతి ,రేగూరి కిరణ్ రెడ్డి ,అంకిరెడ్డి రవి ,బైరగాని జైపాల్, వేణు,సింగ్, రంగాచారి, అన్నపూర్ణ, ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సభ్యులు కండెం వేణు,కాసం నగేష్,పద్మజ ,జ్యోతి, పద్మ సువర్ణ పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగులకు డిప్లొమా అవకాశం పునరుద్ధరించాలి

### ఇంజనీర్లకు ఉన్న సౌకర్యాలే లైన్‌మెన్, సబ్‌స్టేషన్ ఆపరేటర్లకు కరెస్పాండెన్స్ విధానం మళ్లీ అమలు చెయ్యాలి

**విజేత మెదక్ :** రాష్ట్రంలో సాంకేతిక విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ప్రైవేట్ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలకు అనుమతులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో, విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కింది స్థాయి ఉద్యోగులకు కూడా డిప్లొమా చదివే అవకాశాన్ని పునరుద్ధరించాలని విద్యుత్ సిబ్బంది గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా గతంలో అమలులో ఉన్న కరెస్పాండెన్స్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టి, ఉద్యోగంతో పాటు విద్యను కొనసాగించే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే విద్యాశాఖలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందికి పై స్థాయి చదువులు కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశాలు కల్పించిన విషయం తెలిసిందే. అలాగే ఇంజనీర్లకు కూడా ఉన్నత చదువుల కోసం అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. అయితే అదే విధమైన అవకాశాలు విద్యుత్ శాఖలోని కింది స్థాయి ఉద్యోగులకు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మన్, లైన్‌మన్, హెల్పర్, సబ్ స్టేషన్ ఆపరేటర్, టెక్నీషియన్ వంటి హోదాల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలా మంది ఆర్థిక పరిస్థితుల వల్ల చదువును మధ్యలోనే ఆపి ఉద్యోగంలో చేరినవారే. అయితే కాలక్రమేణా సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో, తాము కూడా పై స్థాయి విద్యను అభ్యసించి ఉన్నత హోదాలకు ఎదగాలనే ఆశతో ఎదురుచూస్తున్నారు. గతంలో ప్రభుత్వం కరెస్పాండెన్స్ విధానంలో డిప్లొమా చదివే అవకాశం కల్పించడంతో అనేక మంది కింది స్థాయి ఉద్యోగులు ఆ అవకాశాన్ని వినియోగించుకుని సబ్ ఇంజనీర్ వంటి ఉన్నత హోదాలకు ఎదిగారు. వారు శాఖలో సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించారు. అయితే ఆ విధానం నిలిచిపోయిన తరువాత, ప్రస్తుత ఉద్యోగులకు అలాంటి అవకాశాలు లేకపోవడం వల్ల నిరాశ నెలకొంది. ప్రస్తుతం అమలులో ఉన్న విధానాల ప్రకారం రెగ్యులర్ కాలేజీలకు హాజరు కావాల్సి రావడంతో, ఫీల్డ్‌లో పని చేసే విద్యుత్ ఉద్యోగులకు చదువు కొనసాగించడం కష్టసాధ్యంగా మారింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు లైన్లపై, సబ్ స్టేషన్లలో పని చేసే లైన్‌మెన్, సబ్ స్టేషన్ ఆపరేటర్లు పూర్తి సమయం కాలేజీకి హాజరు కావడం అసాధ్యమని వారు పేర్కొంటున్నారు. అందువల్ల పార్ట్ టైం, వీకెండ్ లేదా కరెస్పాండెన్స్ విధానం అత్యవసరమని అభిప్రాయపడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం 12 ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతులు ఇవ్వడం ద్వారా సాంకేతిక విద్యకు ప్రోత్సాహం ఇస్తున్న నేపథ్యంలో, ఇదే దృష్టితో వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రత్యేక కోటా తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో లైన్‌మెన్, సబ్ స్టేషన్ ఆపరేటర్లకు ప్రత్యేక సీట్లు కేటాయించడం లేదా ఓపెన్ డిప్లొమా విధానం అమలు చేయాలని సూచిస్తున్నారు. విద్యుత్ రంగంలో రోజురోజుకూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో, ఉద్యోగులు డిప్లొమా వంటి సాంకేతిక విద్యను అభ్యసిస్తే ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్లు, సబ్ స్టేషన్ల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లోపాలను త్వరగా గుర్తించి పరిష్కరించే సామర్థ్యం పెరగడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలందిస్తున్న విద్యుత్ సిబ్బందికి ఈ అవకాశం ఎంతో ఉపయోగకరమని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎందుకంటే వారు నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, విద్యుత్ సరఫరా లోపాలను సరిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి సాంకేతిక విద్య పెరిగితే గ్రామాల్లో విద్యుత్ సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని అంటున్నారు. అదేవిధంగా డిప్లొమా అర్హతతో ప్రమోషన్ల మార్గం కూడా సులభమవుతుంది. కింది స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నత హోదాలకు ఎదగాలనే ఆశతో ఈ అవకాశాన్ని కోరుకుంటున్నారు.



ఇది వారి వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే కాకుండా, శాఖలో నైపుణ్యంతో కూడిన మానవ వనరులను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. విద్యుత్ ఉద్యోగ సంఘాలు ఇప్పటికే ఈ అంశంపై ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ, ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఇంజనీర్లకు కల్పించిన అవకాశాల మాదిరిగానే కింది స్థాయి ఉద్యోగులకు కూడా కరెస్పాండెన్స్ డిప్లొమా విధానాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కూడళ్లు ఏర్పాటు



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లో రెండు ట్రాఫిక్ కూడళ్లు ఏర్పాటు చేశారు.ప్రత్యేకంగా కాంటా చౌరస్తా నుండి తిలక్ స్టేడియం వరకు వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో కాంటా చౌరస్తా వద్ద ఒక ట్రాఫిక్ కూడలి ఏర్పాటు చేసి, అక్కడ ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను నియమించారు. అలాగే పాత బస్టాండ్ వద్ద మరో ట్రాఫిక్ కూడలి ఏర్పాటు చేసి, అక్కడ కూడా ఒక కానిస్టేబుల్‌ను ట్రాఫిక్ నియంత్రణ కోసం నియమించారు. ఈ చర్యలు ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడటంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. అదనంగా పట్టణంలో అనవసర రోడ్డు క్రాసింగ్స్‌ను మూసివేసి, అవసరమైన ప్రదేశాల్లో మాత్రమే యూ టర్న్లు ఏర్పాటు చేశారు. కావున వాహనదారులు నిర్దేశించిన ప్రదేశాల్లోనే యూ టర్న్లు తీసుకుని, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

# శ్రీ భర్మస్వామి దేవుని దర్శించుకున్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామంలో వెలిసిన శ్రీ భర్మస్వామి దేవాలయమును మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండారి గంగాధర్ దర్శనం చేసుకున్నారు. వీరిని స్థానికులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉండి లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ పిల్లుట్ల మాజీ సర్పంచ్ పెద్దపులి రవి ,వార్డు సభ్యులు గురాల కుమార్ ,గొల్ల బిక్షపతి, పిల్లి మధు, తలారి హనుమంతు,జాతీయ మానవ హక్కుల కమిటీ శివ్వంపేట మండల అధ్యక్షులు సంద్ర సుదర్శనం ,గ్రామ నాయకులు కర్ణాకర్ రెడ్డి , సుదర్శన్ , రవీందర్, శివ శంకర్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ గీత పారిశ్రామిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

### గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని రేగొండ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుండెబోయిన కనకలక్ష్మి అనే నిరుపేద కుటుంబానికి గీతా పారిశ్రామిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం దశదినకర్మ రోజు మృతురాలి కుమారుడు గుండెబోయిన శంకర్ గౌడ్ కు రేగొండ గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మొడెం ఉమేష్ గౌడ్, పూజారి బిక్షపతి గౌడ్,పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్, మాదగాని శంకర్ గౌడ్, బండి ఆగయ్య గౌడ్, మంతెన మొగిలి గౌడ్, మాదగాని సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### ధర్మ సమాజ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సండే రవి



**విజేత , గణపురం :** గణపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం రైతుల భూ సమస్యల పరిష్కారానికి జిల్లాలో 200 మంది లైసెన్స్ సర్వేయర్లుకు ట్రైనింగ్ ఇచ్చి 170 మందిని సెలెక్ట్ చేసుకుని సంవత్సరం గడుస్తున్న వీధుల్లోకి తీసుకోలేదు? రైతుల సమస్యలు పరిష్కారం చేయలేదు. ఒక గ్రామానికి ఇద్దరు సర్వేర్ లను ఇచ్చి మొత్తం గ్రామంలో సర్వే పూర్తి చేస్తే 40 వేల రూపాయల పారితోషకం ఇస్తామని చెప్పింది. కానీ ఆ పని ఒక నెలలో పూర్తయ్య పరిస్థితి లేదు. నోటిఫికేషన్ ద్వారా తీసుకోవలసిన వీరిని తూతూ మంత్రంగా ప్రకటించి విధుల్లోకి తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు. ఈ ప్రభుత్వానికి రైతుల పక్షాన చిత్తశుద్ధి ఉంటే ఇలా జరిగేది కాదు? రైతులకు పట్టాలు అందలేదు, నిరుద్యోగులకు ఉద్యోగం రాలేదు. దీనికి ప్రజా ప్రభుత్వమని పేరు రెవెన్యూ వారు గతంలో చేసిన తప్పిదాల వల్ల నిజమైన రైతులకు పట్టాలు అందలేదు .ఇప్పుడు వచ్చే పరిస్థితి లేదు .రైతు భరోసా విడుదల వల్ల కొంతమంది రైతులకు మాత్రమే న్యాయం జరిగే పరిస్థితి ఉంది. రైతులకు పట్టాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. లైసెన్స్ సర్వేయర్లను వెంటనే విధుల్లోకి తీసుకొని నిజమైన రైతులకు పట్టాలు అందించని పక్షంలో రానున్న ఎలక్షన్లలో యువకులు, రైతుల చేతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు అని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంతింటి కల

### మొహబ్బత్ నగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాజు నాయక్ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు శివ యాదవ్





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మొహబ్బత్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో సుర్న గంటి యాదమ్మ,కు మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రాజు నాయక్, పాలకవర్గంతో హాజరై మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలకు గుర్తించి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసిన సందర్భంగా నిరుపేదలకు సొంతింటి కల నెరవేరిందని మొహబ్బత్ నగర్ సుర్న గంటి యాదమ్మ, తెలియజేశారు, మాకు ఇల్లు ఇచ్చిన మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కె ఎల్ ఆర్, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి, గ్రామ సర్పంచి కి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు నాయక్, ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయుసి శాఖ మండల అధ్యక్షుడు శివ యాదవ్, పాల్గొన్నారు.కార్యదర్శి మైథిలి , వార్డ్ సభ్యులు గోదుకొండ్ల అంజయ్య, యాట ప్రవల్లిక, సుర్నాగంటి రాణి, కేతావత్ మంజుల,ఆంగోత్ శ్రీను, కేతావత్ శ్రీనువాస్ ,కొర్ర శోభ, మాజీ ఉప సర్పంచ్ నల్లవోలు శ్రీకాంత్ రెడ్డి,ఐఎన్టి యుసి మండల్ ప్రెసిడెంట్ జి శివ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు శేఖర్,హేమ్ల నాయక్, ముచ్చర్ల ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వి కీమా నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# కాలనీల అభివృద్ధికి కమ్యూనిటీ హాళ్లు అవసరం: ఎమ్మెల్యే వివేకానంద్

**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డు దుండిగల్ హెచ్‌ఎంటీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించబడుతున్న మినీ కమ్యూనిటీ హాల్ మరియు స్వాగత తోరణ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల అభివృద్ధిలో కమ్యూనిటీ హాళ్లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. వివాహాలు, సామాజిక కార్యక్రమాలు, సమావేశాలకు ఈ హాళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. సమిష్టి కృషితో సొసైటీ సభ్యులు ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, భవిష్యత్తులో మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం



చేశారు.స్థానిక ప్రజలు ఈ ప్రాజెక్ట్‌ను స్వాగతిస్తూ, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, మాజీ కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, శంకర్ నాయక్ జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్,



మాదాస్ వెంకటేష్,అనంతస్వామి, నాగరాజు, సుధాకర్ రెడ్డి, భరత్ అలాగే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రెసిడెంట్ ఎండి అంజాద్ షాహిన్, వైస్ ప్రెసిడెంట్ టీవీ సత్యనారాయణ, సెక్రటరీ పండరీ, ట్రెజరర్ వికాస్ కుమార్, డైరెక్టర్లు తులసి దాస్, కళావతి, దివ్య జ్యోతి, అనంత రాములు, శ్రీశైలం, మురళి గౌడ్, మల్లేశం, సూర్యప్రకాష్, పి.ఏ. చంద్రరావు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం: బికేఎంయు నేత దండు ఆదినారాయణ

### కూలీలకు 200 రోజులు పని, రోజుకూలి ?600 ఇవ్వాలని డిమాండ్




**విజేత, సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో నిర్వహించిన కూలీల సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి కూలీలకు పనులు తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పథకానికి మహాత్మా గాంధీ పేరు పునరుద్ధరించడంతో పాటు, కూలీలపై విధించిన ఐరిస్ ఫోటో, రోజుకు రెండుసార్లు ఫోటో తీసే నిబంధనలను రద్దు చేయాలని కోరారు. రోజుకు కనీసం ?600 కూలి చెల్లించడంతో పాటు సంవత్సరానికి 200 రోజుల పనిని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు నష్టం కలిగించే విధంగా పథకంలో మార్పులు చేస్తోందని, 100 రోజుల పనిని తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ చర్యల వల్ల కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. “ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం” అనే నినాదంతో బికేఎంయు ఆధ్వర్యంలో కూలీలను సంఘటితం చేసి పోరాటాలకు సిద్ధమవుతున్నామని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లమ్మ, మహాలక్ష్మి, సత్యవతి, రాజ్యం, రాములమ్మ, ప్రభావతి, వెంకటలక్ష్మి, శ్రావణి, పార్వతి తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం

## స్వంత నిధులతో సీసీ రోడ్డు వేయించిన మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్త



**విజేత చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల సమయంలో 9వ వార్డులో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సర్పంచుల సంఘం రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, దామరగిద్ద మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త స్వంత డబ్బులతో రామాలయం ముందు సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బందారి శైలజాఆగిరెడ్డి(చేవెళ్ల మాజీ సర్పంచ్), తాళ్లపల్లి నర్సింలు, మంగలి కల్యాణియాదగిరి, మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మలిపెద్ది వెంకటేశం గుప్తలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారు. వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.

# రైతు ఉత్సవాల సందర్భంగా ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన రైతులు



**విజేత చేవెళ్ల :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ పర్యవేక్షణలో చేవెళ్ల రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో జరిగిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శంకుస్థాపన, రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయగా.చేవెళ్లలో రైతులు ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు నరసింహులు దామరగిద్ద, రవి సింగపగుడ, న్యాలట సర్పంచ్ బుచ్చయ్య, రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య, ఎన్కెపల్లి సర్పంచ్ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, బాల కోటేశ్వరరావు, ప్రతిభ తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# జీలుగుమిల్లి మండలం లో అకాల వర్షాలకు నష్టపోతున్న రైతులు





**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలో ఈ మర్చి నెలనో కురిసే అకాల వర్షాలు వల్ల వ్యవసాయానికి ముఖ్యంగా మామిడి,మిర్చి, వరి, పొగాకు రైతులు తీవ్రంగా నష్ట మొక్కజొన్న రైతులు కోలుకోలేని దెబ్బ తగులుతుంది అని రైతు రాయి సుబ్బారావు తీవ్ర ఆవేదం వ్యక్తం చేశారు . కళ్ళలో ఆరబెట్టినమిర్చి పంట తడిసిపోవడం వల్ల నష్టం వాటిల్లుతుంది. మామిడి పుత పిందులు రాలిపోవడం జరుగుతుంది.వేరు సెనగ రైతులు నష్ట పోవడం జరుగుతుంది అని వాపోయారు.

# ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత మనేవారిపల్లె జట్టు



**విజేత,రామసముద్రం :** రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ మనేవారిపల్లె గ్రామంలో మూడు రోజులు పాటు జరిగిన ప్రసాద్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా మనేవారిపల్లె జట్టు ట్రోఫీ కైవసం చేసుకున్నారు. పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ రెడ్డెప్పనాయుడు తనయుడు హరిప్రసాద్ నాయుడు మాట్లాడుతూ మానేవారిపల్లె గ్రామంలో ప్రసాద్ జ్ఞాపకార్థం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ 14 టీమ్ లు పాల్గొన్నాయని ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మనేవారిపల్లె ఏ, బి జట్టులు తలపడగా ఏ టీమ్ పై బి జట్టు అద్భుతమైన బ్యాటింగ్, బౌలింగ్ అద్భుతమైన ప్రదర్శన కనబరచి విజయం సాధించిందన్నారు. వీరికి ట్రోఫీలతో పాటు నగదు 20,వేలు, రెండవ బహుమతి10వేలు మూడవ బహుమతి మేడిపల్లె జట్టుకు 5000నగదు అందజేయడం జరిగిందన్నారు.గ్రామీణ ప్రాంత క్రీడలు స్నేహపూర్వక సంబధాన్ని పెంపోందిస్తాయని గ్రామీణ ప్రాంతాలలోని యువకులను ప్రోత్సహించినతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడతాయాన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు, టోర్నమెంట్ లలో పాల్గొన్నా క్రికెట్ క్రీడాకారులను ఆర్గనైజర్ హరిప్రసాద్ నాయుడు, వై. శ్రీనివాసులు నాయుడు, ఎం. కుమార్ నాయుడు టి ఎస్ ఇళయరాజ,ఎన్ సురేష్, గ్రామపెద్దలు, ప్రజలు, యువత అభినందనలు తెలిపారు.

# యువత చెడు వ్యాసనాలకు బానిసలూ కావద్దు

## పోలీస్ వర్సెస్ పాత్రికేయుల స్నేహ పూర్వక క్రికెట్ పోటీ



**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్ ఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలుసులు, పాత్రికేయుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. సీ ఐ ప్రదీప్ కుమార్ మ్యాచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల కోసం పాటు పడే పోలీసు,నిర్భయంగా ప్రజా సమస్యలు, అన్యాయాలను వెలికి తీసి ప్రభుత్వం ద్వారా పరిష్కరించడానికి కృషి చేసే పాత్రికేయులు వృత్తిరీత్యా బిజీగా ఉండడం జరుగుతుందని, రోజువారీ పనిలో ఒత్తిడి తగ్గించడానికి ఆటలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం, స్నేహ భావాన్ని పెంపోందిస్తాయని అన్నారు. యువత మత్తు వ్యసనాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండడానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, పాత్రికేయులు రవీందర్, వెంకటేష్, విజెందర్ రెడ్డి,శేఖర్,తిరుపతి,ప్రవీణ్, శ్రీనివాస్,కిషోర్, వెంకటరమణ, శ్రీనివాస్, స్కైలాబ్,సాగర్, అనిల్,అజయ్, శ్రీనివాస్, కుమార్, గుణశేఖర్, సంపత్, సాయికృష్ణ, వేణుమాధవ్, మాజీ జెడ్పిటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ మానస గంగయ్య కౌన్సిలర్ లు రాజేందర్ రెడ్డి, రాజేశ్వరి తిరుపతి, సురేష్, అనూష శ్యామ్ లు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా శిరప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కన్నూరి వేణు, క్యాషియర్ కన్నూరి సంపత్ కుమార్, డైరెక్టర్లుగా పెండం వెంకటేశ్వర్లు, కందుకూరి శ్రీనివాసరావు, వల్లంపట్ల ప్రవీణ్, కన్నూరి విజయ్, రుద్రోజు రాజేష్ ఖన్నా ను, సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాజీ అధ్యక్షులు విజయగిరి రవీందర్, మాజీ ప్రధాన కార్యదర్శి సిరికొండ సాంబయ్య కలిసి నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు విజయగిరి రవీందర్ మాట్లాడుతూ ఈ సంఘంలో ఇంత దూరం ప్రయాణం చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే సంఘ సభ్యులు అందరూ సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు . కొత్తగా అధ్యక్షునిగా ఎన్నికైన శిరుప శ్రీనివాస్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో సంఘ సభ్యులు బాధ్యతలు అప్పజెప్పినందుకు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని అలాగే సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాద బ్రహ్మం, శ్రీరామోజు సతీష్ చారి, సిరికొండ నాగరాజు , వలబోజు నాగేశ్వర చారి, సిరికొండ నాగరాజు, లింగోజు శంకరాచారి, సిరికొండ రాజేష్, శ్రీరామోజు సాగర్, వల్లంపట్ల ఆనందాచారి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలానాలు చెల్లించాలి.. కారుకు సీటు బెల్ట్ తప్పనిసరి

## కానిస్టేబుల్ లక్ష్మణ్



**విజేత,, పినపాక :** పినపాక మండలం సీతారాంపురం గ్రామం వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్ఐ సురేష్ ఆదేశాలతో కానిస్టేబుల్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్లు వెంటనే చెల్లించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు గంగరాజు, రాజేష్, శ్రీకాంత్, ప్రభాకర్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

# పల్లవి బోటిక్‌ను ప్రారంభించిన కౌన్సిలర్ కళ్యాణియాదగిరి



**విజేత చేవెళ్ళ :** మహిళలు ఆర్థికంగా బలపడితేనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ కళ్యాణియాదగిరి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధి 18వ వార్డుకు చెందిన మేస్త్రి లక్ష్మయ్య కూతురు పల్లవి చేవెళ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన బోటిక్‌ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కళ్యాణియాదగిరి మాట్లాడుతూ.మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారాలు పెద్ద విజయాలకు నాంది పలుకుతాయని తెలిపారు. స్థానికంగా ఇలాంటి వ్యాపారాలు ఏర్పడటం వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పల్లవి పట్టుదలతో ఈ బోటిక్‌ను ప్రారంభించడం ఇతర యువతకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు, యువత పాల్గొని పల్లవికి శుభాకాంక్షలు తెలిపారు.

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు.. లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

### మీరు పాటించాల్సిన 7 నియమాలు:

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారతీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

### ఏకాగ్రతను పెంచడం

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

### లైటింగ్ ప్రభావ నియంత్రణ

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిఫ్లెక్ట్ చేయవు.

### పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

### మానసిక ప్రభావాలు ఏమిటి?

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

### మనం చరిత్ర సంప్రదాయాన్ని పరిశీలిస్తే..

గతంలో వైద్యులు తెల్లటి దుస్తులు ధరించేవారు. కానీ 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు తెలుపు రంగు కళ్ళపై ఒత్తిడిని కలిగిస్తుందని కనుగొన్నారు. ఆ తర్వాత ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులను ఉపయోగించే పద్ధతి ప్రారంభించారు.

## త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ.. అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!



పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 120-దీ, 201, 409, 420, 477 కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉండదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకుపైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## చంద్రమతి మాంగల్యం


నల్లమల రహస్యం 7



'బలిపీఠంపై సిద్ధంగా ఉన్న వాళ్లు ఎక్కడ ఉన్నారో తెలియాలంటే తాను బతికి ఉండాలని, అది జరగాలంటే తాను అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలను చెప్పాలం'టూ సైకో ట్విన్స్, సైకో రవి తరహాలో గేమ్ స్టార్ట్ చేసిన సీఐ శరత్..బలివ్వాల్సిన తొలి వ్యక్తి అప్పటికే చనిపోయినట్టు చెప్పడంతో ఇన్‌స్పెక్టర్ రుద్ర అండ్ టీమ్ అక్కడికి పరుగుపరుగున వెళ్లారు. తల లేని మొండెం.. అదీ రెండు భాగాలుగా ఉండటాన్ని చూసి అందరూ భయభ్రాంతులకు గురయ్యారు. ఇంత దారుణానికి ఒడిగట్టిన శరత్‌ను ముక్కలు ముక్కలుగా నరుకాలన్న కోపంతో రుద్ర అండ్ టీమ్ మళ్లీ డెన్‌కు తిరిగొచ్చారు. 'అసలు నువ్వు మనిషివేనా?' అంటూ పక్కనే ఉన్న ఓ రాడ్‌తో శరత్ ముఖంపై కొట్టాడు రుద్ర. నోటి నుంచి రక్తం చిందింది. తీవ్రమైన నొప్పితో బాధపడుతూ శరత్ ఇలా మూలుగుతూ అన్నాడు. 'ఏయ్ రుద్ర.. నేను చనిపోతే.. మిగతా 15 మంది జాడ నీకు తెలియదు. వాళ్లను కాపాడుకోవాలంటే నేను బతికి ఉండాలిరా.. పిచ్చోడా' అంటూ బాధలోనూ సన్నగా నవ్వాడు శరత్. దీంతో తన కోపాన్ని కంట్రోల్ చేసుకొన్న రుద్ర.. శరత్‌తో ఇలా అన్నాడు. 'నువ్వు ఏం సాధించాలనుకొన్నావో దాన్ని చెడగొట్టింది నేను. చంపాలనుకొంటే నన్ను చంపు. ప్లీజ్.. ఇక, ఈ మారణహోమం ఆపేయ్. ఆ 15 మందిని ఎక్కడ బంధించావో చెప్పు' అంటూ శరత్ ముందు ప్రాధేయపడ్డాడు రుద్ర. అంతలోనే బిగ్గరగా నవ్విన శరత్.. 'ఒరేయ్ రుద్ర.. నేను గేమ్‌స్టార్ట్ చేసేప్పుడే క్లియర్‌గా చెప్పా.. గుర్తుందా..? బంధించిన వాళ్లను రక్షించడానికి నిన్ను పిచ్చి కుక్కలా పరిగెత్తిస్తానన్నా.. ఐదేండ్ల నా నిరీక్షణను నీ కంట రక్తకన్నీరుగా కార్పిస్తానన్నా.. ఇప్పుడు అదే చేస్తున్నా. ఇదంతా వద్దని నువ్వు అనుకొంటే.. ముందు నా క్వశ్చన్ గేమ్‌లో విజయం సాధించు. ఆ తర్వాత వాళ్లను కాపాడుకో. ఇంకో విషయం. ఇప్పుడు ఆల్రెడీ చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ఒక విషయం నీకు చెప్తా' అంటూ చెప్పడం ప్రారంభించాడు శరత్. జాగ్రత్తగా వింటున్నారు రుద్ర, రామస్వామి, స్నేహిల్, జయ, శివుడు.

'తాజాగా బలిచ్చిన వ్యక్తి ఓ అమ్మాయి. పేరు చంద్రమతి. ఇక్కడే నల్లమలలో ఉండేది. మొన్నీమధ్యే పెండ్లయ్యింది. ఎంతో సౌందర్యవతి. సత్యహరిశ్చంద్రుడి సతీమణి చంద్రమతి ఎలాగో ఈమె కూడా అలాగే. ఐ మీన్ అంతటి పతివ్రత. అలనాటి చంద్రమతి మాంగల్యం హరిశ్చంద్రుడికి మినహా ఎవరికీ కనిపించేది కాదు. అయితే, ఈ చంద్రమతి సోయగం బయటివారికే కాదు భర్తకు కూడా దక్కలేదు. దానికి కారణం నేనే. విష్ణుమూర్తి జాతకంలో పుట్టిన వాళ్లు సంభోగంలో పాల్గొంటే పూజకు నిషిద్ధులు అవుతారు. అందుకే, అదే జాతకంలో పుట్టిన చంద్రమతి పెండ్లిని ఆపలేకపోయిన నేను.. భర్తతో కలవడాన్ని మాత్రం ఆపగలిగా. అడవిలో దొరికే ప్రమాదకర చెట్ల పసరును ఇచ్చి అతనికి ఓ భయంకర రోగం వచ్చి మంచాన పడేలా చేశా. అలా చదువులేని చంద్రమతికి భర్తను కాపాడుకోవడానికి డబ్బు అవసరపడింది. ఇదే అదునుగా ఆమెను నా యాగానికి వాడుకోవాలనుకొన్నా. ఆమెతో.. తన భర్తను రక్షిస్తానని చెప్పి నమ్మించా. పిచ్చిది నమ్మింది. నాతో వచ్చింది. అలా ఆమెకు తెలియకుండానే ఆమెకు లింగమార్పిడి చేయించా' అంటూ చెప్తూ పోతున్న శరత్‌ను హీనంగా చూస్తున్నారు అందరూ. 'ఆపరేషన్ అయ్యాక మెలకువలోకి వచ్చిన ఆ పిచ్చిదానికి విషయం ఈజీగానే అర్థమైనట్టుంది. గొడవ చేసింది. నా ట్కాస్టెల్‌లో చితకబాదా. నిజానికి ఆమె అందాన్ని నేను కూడా చవిచూడాలనుకొన్నా. అయితే, ఈ యాగంలో పాల్గొనే వ్యక్తులు అగ్ని అంత పవిత్రంగా ఉండాలని చెప్పాగా. అందుకే ఆగిపోయా' అంటూ శరత్ ఇంకా ఏదో చెప్తూపోతుండగానే రుద్ర అతని చెంపను ఛెల్లుమనిపించాడు. ఇంకా కొట్టబోతుండగా.. 'రుద్ర.. వెయిట్. మన ఫైటింగ్ తర్వాత చూసుకొందాం గానీ.. ఇప్పుడు ఏంచేసినా చంద్రమతిని మళ్లీ బతికించలేవు. కానీ, ఆమె మాంగల్యాన్ని అంటే ఆమె భర్తను కాపాడగలవు. నేను అడిగే ప్రశ్నలకు కరెక్ట్ ఆన్సర్ చెప్పు. ఆమె భర్త అడ్రస్‌తో పాటు అతని జబ్బు ఎలా తగ్గుతుందో కూడా చెప్తా' అంటూ శరత్ డైరెక్ట్ ఆఫర్ ఇచ్చాడు. ఏమీచేయలేక సరేనన్నాడు రుద్ర. శరత్ ప్రారంభించాడు. మొదటి ప్రశ్న: 'నేను 'అవును' అని చెప్పలేని క్వశ్చన్ అడుగు.. యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్..' రుద్ర ఆన్సర్ చెప్పాడు. 'రెండో ప్రశ్న.. గుడిలో పూజారులుగా మహిళలు ఎందుకు ఉండరు?.. యువర్ టైమ్ స్టార్ట్స్ నౌ.. వన్.. టూ.. త్రీ..' రుద్ర సమాధానం చెప్పాడు. 'నేను అడిగే మూడో ప్రశ్నకు మూడు సమాధానాలు చెప్తే.. నాలుగు, ఐదో ప్రశ్న అడుగను. ఓకేనా? మై డియర్ రుద్ర' అంటూ నవ్వాడు శరత్. సరేనంటూ తలూపాడు రుద్ర. 'ఇంగ్లీష్ వర్ణమాలలో %ఖు, వ, ఆ, శీ, బ% అనే అచ్చులతో ఎండ్ అవని తెలుగు మహిళల మూడు పేర్లు చెప్పు. ఇంగ్లీష్ పేర్లు %ఖు, వ, ఆ, శీ, బ%ల్లో ఏ ఒక్క లెటర్‌తో వారి పేర్లు పూర్తికావొద్దు. మృణాల్ ఠాకూర్, పాయల్ రాజ్‌పుత్ అంటూ హీరోయిన్ల పేర్లు చెప్తావేమో.. వాళ్లందరూ నార్త్. నాకు అచ్చమైన తెలుగు వారి పేర్లు కావాలి. అది కూడా పైన ఇచ్చిన కండిషన్ ప్రకారం.. ఓకేనా?? యువర్ టైమ్ స్టార్ట్ నౌ.. వన్, టూ, త్రీ, ఫోర్..' రుద్ర సమాధానం చెప్పాడు. దీంతో అన్ని ఆన్సర్లను రుద్ర కరెక్ట్‌గా చెప్పడంతో చంద్రమతి భర్త అడ్రస్‌తో పాటు అతని వ్యాధి నయంచేసే మూలికల గురించి చెప్పాడు శరత్. వెంటనే అక్కడి నుంచి బయల్దేరుతున్న రుద్రతో శరత్ ఇలా అన్నాడు. 'ఏయ్.. రుద్ర. చంద్రమతిని బలివ్వాలనుకొంటే ఎలాగైనా ఇవ్వొచ్చు. అయితే, తలను, మొండాన్ని ఎందుకు వేరుచేశాను? తల నుంచి వేరైన మొండాన్ని మళ్లీ రెండు భాగాలుగా ఎందుకు చేశాను? తెలుసా' అంటూ భయంకరంగా నవ్వాడు శరత్. దీంతో రుద్ర అండ్ టీమ్ నిశ్చేష్టులయ్యారు. అది పక్కనబెడితే, రుద్ర సమాధానాలు మీరు కనిపెట్టారా?

## 'అన్నల అవతారం' ముగుస్తున్నదా?



జనగామ దగ్గర ఒకప్పుడు 'అన్నలకు' బలమైన కేంద్రంగా ఉండిన గ్రామం ఒకటుంది. అక్కడ దాదాపు 90 ఏండ్లకు చేరిన వృద్ధుడు ఒకాయన ఉన్నాడు. నక్సలైట్లకు సంబంధించిన పరిణామాలను చూస్తూ ఆయన, 'అన్నల అవతారం' ఇక ముగిసిపోయిందన్నాడు. అన్నలు, అవతారం అనే పదాలలో వారి పట్ల ప్రేమ భావన ఉన్నది. వారి అవతారం ముగిసిందనటంలో తనదైన అవగాహనతో కూడిన అంచనాలున్నాయి. తన చిన్నప్పుడు పేద రైతుల కోసం కమ్యూనిస్టులు చేసిన సాయుధ పోరాటం ఒక అవతారం కాగా, అది ముగిసిన వెనుక ఇప్పుడు చేసిన పోరాటం మరో అవతారమని కూడా అన్నాడు.

ఇందులో రెండు పదాలు గమనించదగ్గవి. ఒకటి అవతారం కాగా, రెండవది అది ముగియటమన్నది. గ్రామీణుల జీవితంలో పురాణాలు, అవతారాలు, అవి సాధించిన మహత్కార్యాలకు పెద్ద స్థానం ఉంటుంది. ఆ వృద్ధుడు తను జీవిస్తున్న తెలంగాణలో, తన జీవిత కాలంలోని రెండు అవతారాల గురించి ప్రస్తావించాడు. పురాణ అవతారాలు తమ లక్ష్యాలను సాధించిన తర్వాత తమ అవతారాలను తామే చాలిస్తాయని గ్రామీణులకు తెలిసిన విషయం. మరి తన జీవితకాలంలో తాను అంటున్న రెండు అవతారాలు ఏవి? అందుకు సమాధానాన్ని ప్రత్యేకంగా అడగనక్కరలేదు. కానీ, రైతాంగ పోరాట అవతారాన్ని పక్కకు ఉంచి వర్తమానానికి వస్తే, ప్రస్తుత అవతారం తన లక్ష్యాన్ని సాధించలేదన్న భావన ఆయన అంతరార్థంగా కనిపిస్తున్నదే. అయినప్పటికీ, పాక్షికంగానైనా ఏమైనా సాధించిందా? అయితే, ఏమిటది? పూర్తిగా సాధించలేనిది ఎందువల్ల? మున్ముందు మరో అవతారం అవసరం కావచ్చునా? అయితే అది రావచ్చునా? ఈ మాటలు తనేమీ చెప్పలేదు. నేను అడగలేదు. ఈసారి కలిసినప్పుడు అడగాలి. నేనే వాళ్ల ఊరికి పోయి అయినా. ఈ ప్రశ్నలన్నింటిపై చాలామంది చాలా చర్చలు చేస్తున్నారు. ఇటీవలి వారాలలోనే కాదు, కొద్ది సంవత్సరాలుగా. అవన్నీ 'పైవారు' తమ దృష్టితో, అనుభవాలతో, మేధో దార్శనికతలతో చేస్తున్న చర్చలు. 'కింది వారి' దృష్టి, అనుభవాలు, ఆలోచనలు ఎక్కడా కనిపించవు. సమస్త విషయాలలో జరుగుతున్నట్టే ఇందులోనూ జరుగుతున్నది. ఇది మనకు ఎప్పుడూ ఉన్న సమస్యే. చివరికి పరిణామ క్రమాలు ఏమి తేల్చిచెప్తాయన్నది వేచిచూడవలసిన విషయం ఇక్కడ గమనించవలసిన మాట ఒకటున్నది. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత 90 ఏండ్ల పాటు జీవితాన్ని చూసిన ఆ వృద్ధుడు, అసలు అవతారాల అవసరం లేదని అనటం లేదు. అవి విఫలమయ్యాయని మాత్రమే అనుకుంటున్నాడు. దానినట్లుంచి రెండు ప్రశ్నలున్నాయి. 'అన్నల అవతారం' ఎందుకు విఫలమై ముగుస్తున్నది? ఇది తెలంగాణ, భారతదేశానికి సంబంధించినది కాగా, ప్రపంచమంతటా కమ్యూనిజం ఎందుకు విఫలమైందనేది రెండవది. వీటిలో మొదటిదానికి మాత్రం పరిమితమవుదాము. ఒక మాట ముందే చెప్పాలి.

'అన్నల అవతారం'లో జరుగుతూ వచ్చిన మంచిచెడులు, తప్పొప్పుల గురించి మాట్లాడటం లేదిక్కడ. వాటి విషయమై మొదటినుంచి ఇప్పటివరకు ఒకవైపు అంతర్గతంగా, మరొకవైపు బయటినుంచి తలెత్తుతూ వచ్చిన ప్రశ్నలు, చర్చలు, సందేహాలు ఏమిటన్నది తెలియాలి. అవి అనేకానేకం. అన్నీ తెలియగల అవకాశం ఎవరికైనా ఉందో లేదో చెప్పలేము. తెలిసినంతవరకైనా కొన్నింటిని పేర్కొంటే, మొత్తం 55 సంవత్సరాల నక్సలైట్ 'అవతార' సమీక్షకు అవి కొంత ప్రాతిపదిక కాగలవు. తీర్పులు ఎవరికి వారు చెప్పవచ్చు. అయితే, ఒక మాట గుర్తించాలి. ప్రస్తుత పరిణామాలు రాత్రికి రాత్రి సంభవిస్తున్నవి కావు. బహుశా తొలి దశ నుంచే ఆరంభమైన ప్రశ్నలు, లోపాలు, వాటికి సమాధానాలను కనుగొనలేకపోవటం నుంచి పేరుకుపోయిన సమస్యలు కారణమనాలి. హక్కులను, మార్పును ప్రజలు కోరితే వ్యవస్థ సాయుధంగా అణచివేయజూస్తుందని, అణచివేతను ఎదుర్కొనేందుకు, ఆ క్రమంలో ప్రస్తుత వ్యవస్థను కూలదోసి పేదల వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు ప్రజలు తప్పనిసరిగా సాయుధులు కావలసి ఉంటుందన్నది విప్లవకారులు తార్కికంగా చేసే మౌలిక సూత్రీకరణ. అయితే, భారతదేశం వంటి ప్రజాస్వామిక దేశంలో, పేదల అవసరాలు, హక్కులు, సంక్షేమాలు ఎంత పరిమితంగా అమలవుతున్నప్పటికీ, ప్రజలు ఆ ఆశలను వదిలి సాయుధ పోరాటం వైపు మళ్లగలరా అనే ప్రశ్న మొదటినుంచీ ఉంది. కొందరు వ్యక్తులు, వర్గాలు ఆ విధంగా మళ్లినా, రాజ్యవ్యవస్థ వారిని అణచివేయటం, లేదా అదనపు సంక్షేమ చర్యలు తీసుకోవటం అనే ద్విముఖ వ్యూహాన్ని అనుసరించినట్టయితే ఏమిటనేది కూడా కొత్తలోనే ప్రస్తావనకు వచ్చిన చర్చ. వాస్తవానికి ఆచరణ రీత్యా కూడా ఈ రెండూ ఒక దశాబ్దం తిరగకుండానే మొదలయ్యాయి. వాటి ప్రభావాలూ కనిపించసాగాయి. వాటికి అదనంగా, ప్రజాస్వామిక వ్యవస్థ పట్ల, అది కల్పించగల అవకాశాల పట్ల కనీసం ఒక పరిమితి మేరకైనా ఉండే ఆశలూ ప్రజలపై ప్రభావాన్ని చూపసాగాయి. పోతే, విప్లవ సిద్ధాంతకారులు వేర్వేరు గ్రూపులుగా విడిపోవటం ఇంచుమించు మొదటినుంచే ఉన్నది. సాయుధ పోరాటం సూత్ర రీత్యా 'తప్పనిదే' అయినా, అందుకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయా అన్నది ఒక ప్రశ్న. దానిపై ఏకాభిప్రాయం లేకపోయింది. ఏర్పడిందన్న వారిలో కొందరు సాయుధ పోరాటమే 'ఏకైక' మార్గమనగా, పలు మార్గాలలో అది కూడా ఒకటి కావాలన్నారు మరికొందరు. అజ్ఞాతంలో మాత్రమే పనిచేయాలని, ప్రజా సంఘాలు అక్కరలేదని, పేదల సమస్యలపై ఆర్థిక పోరాటాలు పక్కదారి పట్టిస్తాయని కొందరు వాదించగా, కొందరు విభేదించారు.

కమ్యూనిస్టులకు ప్రజల మధ్య ఉంటూ పనిచేయటం, వారిని సంఘటితపరచి వివిధ సమస్యలపై ప్రజా పోరాటాలు సాగిస్తూ వారిని తమ వెంట నిలబెట్టుకోవటం కూడా చాలా అవసరమన్నారు వారు. ఆ క్రమంలో 'వర్గ శత్రువులు' అనే వారిని వ్యక్తిగతంగా 'నిర్మూలించట'మనేది సరైనదా, కాదా? అనే వివాదం తీవ్రంగా సాగింది. కొందరు ఆ పని పట్టుదలగా చేయగా, కొందరు గట్టిగా వ్యతిరేకించారు. విప్లవకారులు ఎన్నికలలో పాల్గొనాలా లేదా అనేది ఒక పెద్ద ప్రశ్నగా మారింది. చట్టసభలు 'పందుల దొడ్లు' అని, కనుక ఆ జోలికి పోవటం ఎంతమాత్రం సరికాదన్నది కొందరి వైఖరి కాగా, చట్టసభలపై మౌలికంగా భ్రమలు అక్కరలేదుగాని, అదే సమయంలో ప్రజలకు ఆ సభలపై 'భ్రమలు' ఉన్నందున ప్రజలను సమస్యలపై సంఘటితపరిచి చట్టసభలలో ఆ సమస్యలపై ప్రభుత్వాలను ఒత్తిడి చేసేందుకు ఒక ఎత్తుగడగా ఎన్నికలను ఉపయోగించుకోవాలని కొందరు వాదించారు. ఎవరి పద్ధతిలో వారు ముందుకువెళ్లారు. విశేషం ఏమంటే, ఎన్నికలు ససేమిరా అన్నవారు కూడా, తాము పోటీ చేయకపోయినా, 'ఎత్తుగడల' పేరిట ఏదో ఒక పార్టీని పరోక్షంగా బలపరచటమూ జరిగింది. మరికొన్ని సందర్భాలలో ప్రజల ను ఒప్పించటానికి బదులు ఎన్నికల అభ్యర్థులపై దాడులు చేయడం, ఓట్లు వేయరాదంటూ ప్రజలను బెదిరించటం కూడా కనిపించాయి. ఇంతకూ ఓట్ల విషయమై పేదల ఆలోచనలు ఏమిటో ఏ నక్సలైట్ గ్రూపు అయినా ఎప్పుడైనా వారి అభిప్రాయాలను తెలుసుకునే ప్రయత్నం చేసిందో లేదో తెలియదు.

ఈ క్రమంలో కొంతకాలం గడిచేసరికి, నక్సలైట్ గ్రూపులు ఒకరినొకరు దుందుడుకువాదులు, రివిజనిస్టులు, నయా రివిజనిస్టులు, సాయుధ రివిజనిస్టుల వంటి పేర్లతో నిందించుకోవటం మొదలుపెట్టారు. కొన్ని గ్రూపులు చీలిపోసాగాయి. అంతటితో ఆగక సిద్ధాంతాల పేరిట అయితేనేమి, ఒకరి ప్రభావం కింద ఉన్న ప్రాంతాలను తమ ప్రభావం కిందకు తెచ్చుకోవటం కోసమైతేనేమి పరస్పరం సాయుధ దాడులకు, హత్యలకు పాల్పడటం మొదలైంది. ఈ చర్యలకు మద్దతుగా సిద్ధాంతాల నుంచి ఇతరదేశాల విప్లవ చరిత్రల నుంచి ఎవరికి అనుకూలమైన దృష్టాంతాలను వారు ఉదహరిస్తూపోయారు. ఈ బలాలు, బలహీనతల మధ్య, మరోవైపు నుంచి రాజ్యవ్యవస్థ ఒత్తిడులు, అణచివేతలు పెరిగిపోతుండగా, తమ ప్రభావంలోని ప్రాంతాలు తగ్గుతుండగా, ఉద్యమంలో చేరే పట్టణ, గ్రామీణ యువకుల సంఖ్య పడిపోతుండగా, క్రమంగా ఉద్యమ ప్రాంతాలు విస్తరించటం మాట అట్లుంచి వేగంగా కుంచించుకుపోవటం మొదలైంది. మైదాన ప్రాంతాలలో ప్రజాదరణ వేగంగా తగ్గటంతో మహాపీడనకు గురయ్యే అమాయక గిరిజనులు నివసించే దట్టమైన అడవులు తమకు శరణ్యంగా మిగిలాయి. తీవ్రవాద గ్రూపులకు, వాటి అనుబంధ సంస్థలకు దాదాపు మొదటినుంచీ మూడు విషయాలు మరో విధమైన సమస్యగా మారి వేధించాయి. ఒకటి, కుల సమస్యను పట్టించుకోకపోవటం అట్లుంచి స్వయంగా తమకు గల కులతత్వం. రెండు, ఆర్థికపరమైన అవినీతి. మూడు, లైంగికపరమైన అనైతికతలు. ఇవి ఎంత విస్తారంగా ఉండేవన్నది చెప్పలేము. కానీ ఉండటమే గాక ఉద్యమాన్ని, అనుబంధ సంస్థలను ఏదో ఒక మేర అప్రతిష్ట పాలు చేయటం నిజం. ఇటువంటి ధోరణులు కిందిస్థాయిలో ఉంటే అర్థం చేసుకోవచ్చు. కానీ, పైస్థాయిలలోనూ చోటుచేసుకున్నాయి. అంతేకాదు, అవాంఛనీయ ధోరణులు కాలం గడిచిన కొద్దీ తగ్గిపోవాలి. కానీ, యాభై ఏండ్లు దాటినా అది జరగలేదు. మరొక అపసవ్యపు ధోరణి ప్రజాస్వామిక విలువలు, ధోరణులు ఎంతమాత్రం లేకపోవటం.

చివరికి వచ్చేసరికి, సిద్ధాంతపరమైన, వ్యూహాలూ-ఎత్తుగడల పరమైన ప్రశ్నలు తేలలేదు. వేర్వేరు విప్లవ సంస్థల మధ్య ఐక్యతలు అరుదుగా తప్ప జరగలేదు. చీలికలు మరింతగా చోటుచేసుకుంటూ పోయాయి. భౌగోళికంగా విస్తరణలు లేకపోగా కుంచించుకుపోవటాలు ఎక్కువయ్యాయి. ప్రజలలో నమ్మకం తగ్గటం పాతికేండ్లు గడిచేసరికే మొదలైంది. పరిస్థితులు, తరాలు, వారి ఆలోచనలు మారుతుండగా వాటిపై అవగాహన లేకపోయింది. సైద్ధాంతిక అన్వయాలు లేకపోయాయి. మొదటినుంచీ గల వివిధ ప్రశ్నలకు సమాధానాలు రాజకీయంగా లేకపోగా ఆయుధ బలం, హింస మాత్రమే శరణ్యమయ్యే పరిస్థితి ఏర్పడింది. బయటినుంచి చేరేవారి సంఖ్య గణనీయంగా పడిపోయి, అమాయక ఆదివాసీలు తమ రక్షణ దుర్గంగా బందీలుగా మిగిలారు. వీటితో పాటు, ఇంకా ఇదేవిధమైన అంతర్గత బలహీనతలు ఒకవైపు, పరాకాష్ఠకు చేరిన రాజ్యవ్యవస్థ అణచివేత మరొకవైపు కలిసి 'అన్నల అవతారాన్ని' కనీసం ప్రస్తుతానికి ముగింపునకు తెస్తున్నాయి.

## పొట్టలో నులి పురుగులు ఉండి ఇబ్బందులు పడుతున్నారా..?

## అయితే ఈ చిట్కాలను పాటించండి..!



పొట్టలో పురుగులు ఏర్పడడం అనే సమస్య సాధారణంగా కొందరికి వరచూ వస్తుంది. ముఖ్యంగా చిన్నారులు ఎక్కువగా ఈ సమస్య బారిన పడుతుంటారు. అలాగే కొందరు పెద్దలకు కూడా అప్పుడప్పుడు ఈ సమస్య వస్తుంది. పొట్టలో పురుగులు ఏర్పడేందుకు పలు కారణాలు ఉంటాయి. కలుషితమైన ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం, సరిగ్గా ఉడకని మాంసం తినడం, సరిగ్గా శుభ్రం చేయని పండ్లు లేదా కూరగాయలను తినడం, దుర్గంధభరితమైన ప్రదేశంలో చెప్పులు లేకుండా నడవడం, చిన్నారులు అయితే మట్టిలో ఆడడం, మట్టిని తినడం, చేతులను లేదా కాళ్లను శుభ్రంగా కడగకపోవడం, ఇన్‌ఫెక్షన్లు ఉండడం వంటి కారణాల వల్ల జీర్ణాశయంలో పురుగులు ఏర్పడుతాయి. దీని వల్ల కడుపు నొప్పి, వికారం, వాంతులు అవడం, విరేచనాలు అవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### వెల్లుల్లి, గుమ్మడికాయ విత్తనాలు..

పొట్టలో పురుగుల సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. పొట్టలో నులి పురుగుల సమస్య ఉన్నవారు వెల్లుల్లిని రోజూ తింటుంటే మేలు జరుగుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ సమ్మేళనాలు పొట్టలో ఉండే పురుగులను నాశనం చేస్తాయి. అందువల్ల వెల్లుల్లిని పచ్చిగా తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే గుమ్మడికాయ విత్తనాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ విత్తనాల్లో కుకుర్‌బిటాసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది పొట్టలోని పురుగులను నాశనం చేస్తుంది. పురుగులను సమర్థవంతంగా బయటకు పంపిస్తుంది. కనుక గుమ్మడికాయ విత్తనాలను తింటుంటే మేలు జరుగుతుంది.

### బొప్పాయి పండ్లు, కొబ్బరినూనె..

పొట్టలోని పురుగుల సమస్యకు బొప్పాయి పండ్లు కూడా ఎంతగానో పనిచేస్తాయి. ఈ పండ్లలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది యాంటీ వార్మ్ గుణాలను కలిగి ఉంటుంది. కనుక క్రిములను నాశనం చేస్తుంది. బొప్పాయి పండ్లను తింటున్నా కూడా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ సమస్యకు కొబ్బరినూనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి పొట్టలోని పురుగులను నాశనం చేస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కొబ్బరినూనెను ఒక టీస్పూన్ మోతాదులో రాత్రి పూట నిద్రకు ముందు తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల మలబద్దకం సైతం తగ్గిపోతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### వాల్ నట్స్, అల్లం రసం..

పొట్టలో ఉన్న పురుగులు తొలగిపోవాలంటే వాల్ నట్స్ కూడా పనిచేస్తాయి. వీటిని నీటిలో నానబెట్టి తింటుంటే మేలు జరుగుతుంది. ఈ నట్స్‌లో యాంటీ పారాసైటిక్ గుణాలు ఉంటాయి. కనుక వీటిని తింటుంటే పొట్టలోని క్రిములు నశిస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఈ సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది. తృణ ధాన్యాలు, బీన్స్, కూరగాయలు, ఆకుకూరలను తినాలి. భోజనానికి ముందు ఒక టీస్పూన్ అల్లం రసాన్ని రోజుకు 2 సార్లు సేవిస్తున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు పొట్టలోని క్రిములను నాశనం చేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పెరుగు, క్యారెట్లు, బీట్ రూట్ లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తింటుంటే పొట్టలోని నులి పురుగులను తొలగించుకోవచ్చు. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

## ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్.. ఇక బాదుడే బాదుడు.. పెట్రోల్ సెగతో టిక్కెట్ల ధరల పెంపు..



ఫ్లైట్ ఎక్కాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే.. ఏప్రిల్ 1 నుంచి విమాన ప్రయాణం మరింత ప్రియం కానుంది. పెరుగుతున్న ఇంధన ధరలు, అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో విమానయాన సంస్థలు భారీగా సర్‌ఛార్జీలు వడ్డించేందుకు సిద్ధమయ్యాయి. ఇంధన ధరల సెగపై కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు ఏమన్నారు..? తెలుసుకుందాం.. సామాన్య విమాన ప్రయాణికులకు ఇదొక చేదువార్త అని చెప్పొచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల ప్రభావం నేరుగా విమాన టిక్కెట్లపై పడే అవకాశం ఉంది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల పెరుగుదల కారణంగా ఏప్రిల్ 1 నుండి విమానయాన సంస్థలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవచ్చని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు అన్నారు. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఇంధన ధరలను సవరిస్తుంటారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న జరగబోయే ధరల నిర్ణయం విమానయాన రంగానికి కీలకం కానుంది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాపై ప్రభావం చూపుతున్నాయి. ఇది నేరుగా విమాన ఇంధన ధరల పెరుగుదలకు దారితీస్తోంది. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో దాదాపు 35 నుండి 45 శాతం వాటా కేవలం ఇంధనానిదే ఉంటుంది. అందుకే ఇంధన ధరలు పెరిగితే ఆ భారం నేరుగా టిక్కెట్ ధరలపై పడుతుంది. ఇప్పటికే ప్రధాన విమానయాన సంస్థలు తమ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఫ్యూయల్ సర్‌ఛార్జ్ పేరుతో అదనపు బాదుడును మొదలుపెట్టాయి. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ దేశీయ టిక్కెట్లపై రూ.399, అంతర్జాతీయ మార్గాల్లో గమ్యస్థానాన్ని బట్టి రూ.830 నుండి రూ. 16,600 వరకు అదనపు వసూళ్లు చేసే అవకాశం ఉంది. ఇండిగో దూరాన్ని బట్టి ఒక్కో సెక్టార్‌కు రూ. 425 నుండి రూ. 2,300 వరకు సర్‌ఛార్జ్ విధిస్తోంది. అకాసా ఎయిర్ప్రయాణ సమయాన్ని బట్టి రూ. 199 నుండి రూ.1,300 వరకు అదనపు ఛార్జీలు వేస్తుంది. పరిస్థితి తీవ్రతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, ప్రయాణికులపై భారం తగ్గించేందుకు ప్రయత్నిస్తోంది. ఇది కేవలం పౌర విమానయాన శాఖకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, విదేశీ వ్యవహారాలు, పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖలతో కలిసి సమన్వయంతో పరిష్కారం వెతకాల్సి ఉందని మంత్రి రామ్ మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ముఖ్యంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న గగనతలాలను వదిలి, విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడంతో ఇంధన వినియోగం మరింత పెరుగుతోంది. ఈ సవాళ్లను అధిగమిస్తూనే కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యతని ఆయన తెలిపారు. ఏప్రిల్ 1 తర్వాత విమాన టిక్కెట్ల ధరలు ఏ మేరకు పెరుగుతాయనేది ఇంధన కంపెనీలు ప్రకటించే ధరలపై ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ప్రయాణికులకు ఎంతవరకు ఊరటనిస్తాయో వేచి చూడాలి.

## యుద్ధం మేఘాల నడుమ భారత్‌కు బిగ్ రిలీఫ్.. వేలాది టన్నుల ఎల్పీజీతో మంగళూరు పోర్టుకు నౌక..!




మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా, ఆసియా దేశాలు తీవ్రమైన గ్యాస్, చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం కూడా ఎల్‌పిజి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అయితే, ఒక ఊరట కలిగించే వార్త వెలువడింది: ఎల్‌పిజి గ్యాస్‌తో 'పైక్సిస్ పయనీర్' అనే షిప్ ఆదివారం (మార్చి 22న) భారతదేశానికి చేరుకుంది. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా, ఆసియా దేశాలు తీవ్రమైన గ్యాస్, చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం కూడా ఎల్‌పిజి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. అయితే, ఒక ఊరట కలిగించే వార్త వెలువడింది: ఎల్‌పిజి గ్యాస్‌తో 'పైక్సిస్ పయనీర్' అనే షిప్ ఆదివారం (మార్చి 22న) భారతదేశానికి చేరుకుంది. వచ్చే వారం న్యూ మంగళూరు పోర్టుకు భారీ పరిమాణంలో ఎల్పీజీ రానుంది. మొత్తం సుమారు 72,700 టన్నుల ఎల్పీజీ రానుంది. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వార్తలు వస్తున్నాయి. 16,714 టన్నుల ఎల్‌పిజితో మొదటి ట్యాంకర్ ఆదివారం వచ్చింది. సింగపూర్ జెండా కలిగిన 'పైక్సిస్ పయనీర్' అనే ఈ ట్యాంకర్ స్థూల డెడ్‌వెయిట్ 47,236 టన్నులు. ఈ నౌక ఫిబ్రవరి 14న పోర్ట్ ఆఫ్ నెదర్లాండ్ నుండి బయలుదేరి, ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్ కోసం ఎల్‌పిజిని అన్‌లోడ్ చేస్తుంది. ఆ తర్వాత అది సోమవారం ఉదయం బయలుదేరుతుంది.

**వీడియో ఇక్కడ చూడండి..**

దీని తరువాత, అపోలో ఓషన్ అనే ట్యాంకర్ కూడా మార్చి 25న పోర్టుకు రానుంది. ఇది 26,687 టన్నుల ఎల్‌పిజిని తీసుకువస్తుంది. ఈ గ్యాస్‌ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కోసం అన్‌లోడ్ చేస్తారు. వియత్నాం జెండాను కలిగి ఉన్న ఈ నౌక గుజరాత్‌లోని వడినార్ పోర్టు నుండి వస్తుంది. వాస్తవానికి 26,000 టన్నుల ఎల్‌పిజితో మార్చి 18న మంగళూరుకు చేరుకోవాల్సి ఉన్న శివాలిక్ అనే మరో ట్యాంకర్, వడినార్ పోర్టులో తన సరుకును అపోలో ఓషన్‌కు అప్పగించింది. అదనంగా, మార్చి 29న, సుమారు 30,000 టన్నుల ఎల్‌పిజిని తీసుకువచ్చే మరో ట్యాంకర్ అమెరికా నుండి రానుంది. ఈ గ్యాస్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌కు ఉద్దేశించినది. మంగళూరులోని హెచ్‌పిసిఎల్ ఎల్‌పిజి ప్లాంట్ ఈ గ్యాస్‌ను స్థానిక బాట్లింగ్ ప్లాంట్‌లకు ప్రాసెస్ చేసి, బెంగళూరుతో సహా ఇతర గమ్యస్థానాలకు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేస్తుంది. అందువల్ల, రాబోయే రోజుల్లో న్యూ మంగళూరు పోర్టుకు భారీ ఎల్‌పిజి రవాణా రాకతో గ్యాస్ సరఫరా ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు.

## జీతం తీసుకునేవారికి బ్యాడ్ న్యూస్.. ఏప్రిల్ నుంచి కేంద్రం కొత్త రూల్స్.. తగ్గనున్న టేక్ హోం శాలరీ..



ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. దీంతో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ నియమావళి వర్తింపచేయనున్నారు. దీంతో పాటు కొత్త రేబర్ కోడ్స్ వల్ల జీతాలు పొందేవారికిపై ప్రభావం చూపనుంది. టేక్ హోం శాలరీ తగ్గి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ పెరగనుంది. ఏప్రిల్ 1 రావడానికి మరో తొమ్మిది రోజుల సమయమే మిగిలి ఉంది. ఆ రోజు నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం అమల్లోకి రానుంది. దీంతో దేశ ప్రజలను ప్రభావితం చూసే అనేక కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. వీటి గురించి దేశంలోని ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. జీతాలు పొందేవారితో పాటు ఈపీఎఫ్ ఖాతా ఉన్నవారిని ప్రభావితం చేసే అనేక మార్పులు జరగనున్నాయి. జీతం పొందేవారికి టేక్ హోం శాలరీ తగ్గనుండగా.. పీఎఫ్ కాంట్రిబ్యూషన్ పెరగనుంది. కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్, కొత్త లేబర్ కోడ్స్‌తో అనేక మార్పులు రానున్నాయి. మీరు నెలనెలా జీతం పొందుతుంటే.. మీపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయనేది చూద్దాం.

తగ్గనున్న టేక్ హోం శాలరీ

కేంద్ర కొత్త వేతన నిబంధనలు తీసుకొస్తోంది. ఈ నిబంధనల ప్రకారం బేసిక్ శాలరీ అనేది మొత్తం సీటీసీలో కనీసం 50 శాతం తప్పనిసరిగా ఉండాలి. దీని వల్ల బేసిక్ శాలరీ పెరిగితే.. మీ పీఎఫ్ నెలవారీ చందా కూడా పెరుగుతోంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గి పీఎఫ్ కాంట్రిబ్యూషన్ అనేది పెరుగుతోంది. దీని వల్ల దీర్ఘకాలంలో పీఎఫ్ అకౌంట్ ద్వారా మీ సేవింగ్స్ పెరుగుతాయి. రిటైర్మెంట్ సమయానికి మీ అకౌంట్లో నగదు ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మీకు ఆర్థిక భరోసా అనేది ఉంటుంది.

లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై పన్ను మినహాయింపు

ఇక లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్‌పై పన్ను మినహాయింపు పరిమితిని పెంచుతూ ఊరటనిచ్చింది. మీరు ప్రైవేట్ ఉద్యోగులు అయితే పన్ను మినహాయింపులు పొందవచ్చు. బేసిస్ శాలరీ, అలవెన్సులు, పన్ను కోతలు అన్నీ కొత్త నిబంధనల ఆధారంగా మారిపోతాయి. మీరు దీర్ఘకాలంలో పన్ను ఆదా చేసుకోవడానికి కొత్త రూల్స్ ఉపయోగపడతాయి.

కొత్త పన్ను విధానం

ఇక పన్ను విధానంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. పాతన పన్ను విధానంలో మీరు ఎంచుకున్నట్లయితే.. ఆటోమేటిక్‌గా కొత్త ట్యాక్స్ రెజిమీలోకి మారతారు. కొత్త పన్ను విధానంలోనే మీ ట్యాక్సులు లెక్కిస్తారు. దీని వల్ల మీకు సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులు ఉండవు. అయితే పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఉద్యోగులకు ఊరట లభించనుందని చెప్పవచ్చు. ఏప్రిల్ 1 నంచి ఈ రూల్స్ అన్నీ వర్తింపచేయనున్నారు. దీంతో జీతం తీసుకునేవారు, ట్యాక్సులు చెల్లించేవారి విషయంలో మార్పులు జరగనున్నాయని చెప్పవచ్చు. కేంద్రం గత నవంబర్‌లో కొత్త కార్మిక కోడ్స్‌ను తీసుకొచ్చింది. వీటి ఆధారంగా చాలా మర్పులు రాబోతున్నాయి. ఈ మార్పులతో ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనేవి ఎక్కువగా ఉండనున్నాయని చెప్పవచ్చు.

## గ్యాస్ సిలిండర్‌తో పనిలేదు.. జస్ట్ ఈ ఒక్కటి మీ ఇంట్లో ఉంటే చాలు.. వంటకు డోకాలేనట్టే!











ఇరాన్-ఇజ్రాయెల్-అమెరికా యుద్ధం నేపథ్యంలో చాలా దేశాల్లో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. మన భారత దేశంలో సైతం ఎల్పీజీ కొరత ఏర్పడింది. ఈ క్రమంలో చాలా మంది గ్యాస్‌కు లేకుండా వంటచేసుకునే ఉపరకణాల కోసం వెతుకుతున్నారు. అలాంటి వారికి ఇప్పుడు మేం చెప్పబోయే ఈ ప్రొడెక్ట్ మంచి ఎంపిక అవుతుంది. గ్యాస్ లేకుండానే దీనిపై క్షణాల్లో ఫ్రైవంటి ఆహారాలు వండుకోవచ్చు. అదెంటో తెలుసుకుందాం పదండి.

దేశంలో గ్యాస్ సిలిండర్ల కొరత నేపథ్యంలో అందరూ వాటికి ప్రత్యమ్నాయంగా ఇండక్షన్ స్టవ్‌లను కొంటున్నారు. దీంతో మార్కెట్‌లో వాటి స్టాక్ మొత్తం అయిపోయింది. ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. అలాంటి వారికి ఎలక్ట్రిక్ స్మార్ట్ ఎయిర్ ఫ్రైయర్ ఓ మంచి ఎంపిక దీనిలో మీరు గ్యాస్ లేకుండానే వంట చేసుకోవచ్చు. దీనిలో దాదాపు 33 రకాల వంటలను చేసుకోవచ్చు.

**1 / 5**

ఎయిర్‌ఫ్రైయర్‌లో ఏ వంటకాలు చేసుకోవచ్చు: ఈ ఎలక్ట్రిక్ ఎయిర్ ఫ్రైయర్‌లో మీరు 33 రకాల వంటలను చేసుకోవచ్చు. వాటిలో త్వరగా వేయించే వంటలు, నీటిలో ఉడికించే వంటలు, ఆవిరితో వంట, కేకులు, బేకింగ్ వంటలు ఇలా ఇంకా అనేక రకాల వంటలు చేసేందు ఇందులో సపరేట్ మోడ్స్ ఉన్నాయి. ఇలా రోజువారీ వంటల నుండి ప్రత్యేక వంటకాల అన్నింటిని దీనిలో క్షణాల్లో వండుకోవచ్చు.

**2 / 5**

ఈ స్మార్ట్ కుక్కర్‌లో అంబిట్ హీట్ అనే ప్రత్యేక టెక్నాలజీని ఉపయోగించారు. దీనిలో ఉండే సెన్సర్లు వంట సమయంలో ఉష్ణోగ్రతను ఆటోమేటిక్‌గా నియంత్రిస్తాయి. దీని వల్ల కూరగాయలు సరిగ్గా ఉడుకుతాయి. అలాగే రుచి, టెక్స్చర్ కూడా సూపర్‌గా వస్తుంది. మీకు వంట చేయడంలో ఎలాంటి అనుభవం లేకపోయినా పెద్ద ఇబ్బంది ఉండదు.

**3 / 5**

ఈ కుక్కర్ మీకు 6 లీటర్ల కెపాసిటీతో వస్తుంది. దీని ద్వారా మీరు ఒకేసారి ఐదు మందికి సరిపడే భోజనం తయారు చేయవచ్చు. ఇది ముఖ్యంగా చిన్న కుటుంబాలకు, బ్యాచులర్స్‌కు ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే దీనిలో స్లీక్ మ్యాట్ ఫినిష్ డిజైన్ ఉంటుంది. ఇది మీ వంటగదికి మంచి స్టైలిష్ లుక్‌ను ఇస్తుంది.

**4 / 5**

ప్రస్తుతం నెలకొన్ని గ్యాస్ కొరత కారణంగా సిలిండర్ దొరకడం చాలా ఇబ్బందిగా మారింది. ఇలాంటి సందర్భాల్లో ఈ కుక్కర్ మీకు చాలా బాగా సహాయపడుతుంది. ఎందుకంటే దీంతో గ్యాస్ అవసరం లేకుండా విద్యుత్‌లోనే వంట చేయవచ్చు. ఇది ప్రస్తుతం అమెజాన్, ఫ్లిఫ్‌కార్ట్ లేదా బయట షాప్‌లో ఈజీగా దొరకుతుంది.

## పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువ.. ఎప్పటికీ ఫెయిల్ అవ్వని తెరుగులేని బిజినెస్‌లు ఇవే!












చిన్నదో, పెద్దదో ఏదో ఒక బిజినెస్ పెట్టుకోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ ఏ బిజినెస్ పెట్టాలి, ఎలాంటి బిజినెస్‌కు మంచి మార్కెట్ ఉందో చాలా మందికి తెలియదు. మనం వ్యాపారంలో విజయం సాధించాలంటే, కేవలం తెలివితేటలు మాత్రమే సరిపోవు, మనం ఏ వ్యాపారాన్ని ఎంచుకుంటున్నాం అనేది కూడా చాలా ముఖ్యం. కాబట్టి ఎలాంటి వ్యాపారాలు చేయడం వల్ల మనం మంచి లాభాలు పొందవచ్చో తెలుసుకుందాం.

మన బిజినెస్‌లో భాగా రాణించాలి అనుకుంటే మొదట మన చిత్ర గురించి తెలుసుకోవడం ముఖ్యం. గత కొన్నేళ్లు మన దేశంలో తిరుగులేని వ్యాపారాల్లో ఆహారం, విద్య, నిత్యావసర వస్తువులు, ఆరోగ్యం అగ్రగామికి నిలుస్తున్నాయి. ఈ రంగాలు మానవ మనుగడకు ఎంతో కీలకం. కాబట్టి మీరు ఇలాంటి వాటిపై పెట్టుబడి పెడితే, మీకు ఖచ్చితంగా లాభం వస్తుంది.

**1 / 5**

ఫుడ్, గ్రోసరీస్: ప్రతి ఒక్కరికి ఆహారం ఒక ప్రాథమిక అవసరం కాబట్టి, ఈ వ్యాపారం ఎప్పటికీ విఫలం కాదు. టిఫిన్ సెంటర్, ఫుడ్ హోమ్ డెలివరీ లేదా ఒక చిన్న హోటల్ వంటివి ఇతర వ్యాపారాల కంటే 5 రెట్లు అధిక లాభాలతో మంచి ఆదాయాన్ని అందిస్తాయి. అలాగే నిత్యావసర వస్తువుల దుఖానాలు ఇవి కూడా మన రోజువారి లైఫ్‌లో ఎంతో ముఖ్యం. అందుకే పెద్ద పెద్ద సూపర్ మార్కెట్లు వచ్చినా కూడా, సామాన్యుడి మొదటి ఎంపిక దగ్గరలోని కిరాణా దుకాణమే అవుతుంది. కాబట్టి ఇవి కూడా మంచి లాభాలను తెచ్చిపెడతాయి.

**2 / 5**

విద్యా, వైద్యం: భారతదేశంలో వేంగంగా ఎదుగుతున్న రంగాల్లో విద్యా, వైద్యం కూడా టాప్‌లో ఉన్నాయి. ట్యూటరింగ్ క్లాస్, కోచింగ్ సెంటర్ లేదా ఆన్‌లైన్ కోచింట్ సెంటర్ ప్రారంభించడం ద్వారా మీరు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మీరు కోచింగ్ ఇవ్వడం ద్వారా ఆదాయాన్ని గడించవచ్చు. అలాగే ఆరోగ్యం, మానవుడు సురక్షితంగా జీవించాలంటే వైద్యం ముఖ్యం. ఆసుపత్రుల సమీపంలో లేదా రద్దీగా ఉండే ప్రాంతంలో ఫార్మసీని ప్రారంభించడం ద్వారా స్థిరమైన ఆదాయం లభిస్తుంది. మీరు జెనరిక్ మందులను అమ్మడం ద్వారా లాభం పొందవచ్చు.


**3 / 5**

అద్దె భవనాలు: ప్రస్తుతం పెరుగుతన్న వలసల నేపథ్యంలో ప్రధాన నగరాల్లో ఇళ్లు, ఆఫీస్‌లకు డిమాండ్ బాగా పెరుగుతోంది. మీ దగ్గర డబ్బులు ఉంటే ఒక ఖాళీ స్థలం తీసుకోని దానిలో ఒక బిల్డింగ్ నిర్మించి వాటిని రెంట్‌కు ఇవ్వండి. మీరు ఇళ్లను అద్దెకు ఇవ్వడం ద్వారా లేదా ప్రాపర్టీ కన్సల్టెంట్‌గా పనిచేయడం ద్వారా పెద్దగా శ్రమపడకుండా స్థిరమైన ఆదాయాన్ని సంపాదించవచ్చు.

**4 / 5**

ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్: ఆన్‌లైన్ చెల్లింపులు, హోమ్ డెలివరీ వంటి సౌకర్యాలను అందించడం ద్వారా కూడా మీరు ఆదాయాన్ని పొందవచ్చు. ఏవైనా ఈ కామర్స్ ప్లాట్‌మామ్స్‌లోని వస్తువులను హోట్ డెలివరీ చేస్తూ మీరు ఆదాయం గడించవచ్చు. మీరు ఏ వ్యాపారం ప్రారంభించినా, ముందుగా స్థానిక మార్కెట్ అవసరాలను తెలుసుకోండి.

## ఆన్‌లైన్ పేమెంట్స్ చేసేవారికి బిగ్ అలర్ట్.. దేశంలో మారనున్న రూల్స్.. మరికొద్ది రోజులే టైమ్




సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. ఇక నుంచి ఆన్ లైన్ లావాదేవీలు చేయాలంటే రెండు రకాల వెరిఫికేషన్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ పేమెంట్స్‌కు మరింత భద్రతను కల్పించేందుకు ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల సైబర్ మోసాలు పెరుగుతున్న క్రమంలో వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఆర్బీఐ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ కొత్త రూల్స్‌తో మీరు మరింత సురక్షితంగా ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్ లైన్ ట్రాన్సాక్షన్లు పూర్తిగా మారనున్నాయి. ప్రతీఒక్కరినీ ప్రభావితం చేయనున్న ఈ రూల్స్ గురించి దేశ ప్రజలందరూ తెలుసుకోవాల్సిందే. ఇంతకు ఆన్ లైన్ లావాదేవీలకు ఏప్రిల్ నుంచి వస్తున్న కొత్త నియమాలు ఏంటి..? అనే వివరాలు చూద్దాం.

**టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్**

ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్ లైన్ చెల్లింపులకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ తప్పనిసరి చేస్తూ ఆర్బీఐ నిర్ణయం తీసుకుంది. దీంతో దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో అతిపెద్ద మార్పు రాబోతుంది. అదేంటంటే.. మీరు ఏదైనా డిజిటల్ లావాదేవీ చేయాలంటే ఏదైనా రెండు రకాల ధృవీకరణ ప్రక్రియలు పూర్తి చేయాలి. ఈ మేరకు బ్యాంకులు, కార్డ్ నెట్‌వర్క్‌లు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. పాస్ వర్డ్, పాస్ ఫ్రేజ్‌లు లేదా పిన్‌లు, హార్డ్‌వేర్ టోకెన్, కార్డులు లేదా సాఫ్ట్‌వేర్ ఆధారిత వెరిఫికేషన్ టోకెన్లు, ఫింగర్‌ప్రింట్స్, ఫేషియల్ రికగ్నేషన్ వంటి రెండు రకాల వెరిఫికేషన్లు పూర్తి చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది.

**నిబంధనలు ఇవే..**

అన్ని డిజిటల్ చెల్లింపులకు టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ తప్పనిసరి

రెండిటిలో ఒకటి డైనమిక్‌గా ఉండాలి.. మరొకటి ప్రత్యేకంగా రూపొందించాలి

నిబంధనలు పాటించకపోవడం వల్ల మోసం జరిగితే బాధ్యత వహించాలి

రిస్క్ బేస్డ్ లావాదేవీలకు అథెంటికేషన్‌కు ప్రత్యేక తనిఖీలు అవసరం

అక్టోబర్ 1,2026 నుంచి క్రాస్ బార్డర్ లావాదేవీలకు కూడా అథెంటికేషన్ అవసరం

**ఆర్బీఐ కొత్త రూల్స్ ఎందుకు..?**

గత కొన్నేళ్లుగా యూపీఐ రాకతో డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. దీని వల్ల సైబర్ మోసాలు, అనధికార లావాదేవీల్లో కూడా పెరుగుదల నమోదైంది. సిమ్ స్వాప్‌లు, ఫిషింగ్, మాల్వేర్ దాడులకు సులభంగా గురయ్యే ఓటీపీలపై ఆధారపడకుండా ఈ కొత్త ఫ్రేమ్ వర్క్ బహుళ అంచెల భద్రతను కల్పిస్తుంది. ఇక ఈ టూ ఫ్యాక్టర్ వెరఫికేషన్ నియమాలను పాటించకపోవడం వల్ల ఒక లావాదేవీ మోసపూరితమైనదైతే బ్యాంకులు కస్టమర్లకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి. లావాదేవీలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడం, ప్రతి దశలోనూ నిబంధనల పాటింపును నిర్ధారించుకోవడం కోసం ఈ నిబంధనలను ఆర్బీఐ ప్రవేశపెట్టింది. అన్ని ఆర్థిక సంస్థలు ఈ నిబంధనలను పాటించాలని ఆర్బీఐ ఆదేశించింది.

# నితిన్ మళ్లీ గాడిలో పడేనా?



టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.



# శంబాల దర్శకుడితో సందీప్ కిషన్ మూవీ

యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు . షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహిధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.






# పెళ్లిపీటలు ఎక్కిన పునర్నవి

తెలుగు సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన నటి పునర్నవి భూపాలం తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. 'ఉయ్యాల జంపాల' సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన ఈ భామ, తన అమాయకత్వం, సహజమైన నటనతో మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఆమె పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుని, ఆమెను ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఆ తర్వాత పలు తెలుగు చిత్రాల్లో నటించినప్పటికీ, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోవడంతో కొంతకాలం సినిమాలకు దూరమైంది. ఈ సమయంలోనే బుల్లితెరపై 'బిగ్ బాస్ తెలుగు'లో పాల్గొని మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమం ద్వారా ఆమెకు మంచి గుర్తింపు లభించడంతో పాటు అభిమాన వర్గం కూడా పెరిగింది. నిజానికి సినిమాల కంటే ఈ కార్యక్రమం ద్వారానే ఆమెకు ఎక్కువ ప్రాచుర్యం లభించింది. అయితే, వచ్చిన అవకాశాలను పక్కనపెట్టి విదేశాల్లో

ఉన్నత విద్యను అభ్యసించేందుకు నిర్ణయించుకుంది పునర్నవి. లండన్‌లో చదువులు కొనసాగిస్తూ, పూర్తిగా తన విద్యపై దృష్టి పెట్టింది.

# నాలుగు గంటల సినిమా. దమ్ముండాల్సిందే

దురంధర్ -2 మూవీ అద్భుతం అన్న రాజమౌళి రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన 'ధురంధర్ 2: ద రివెంజ్' చిత్రంపై టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమా చూసిన జక్కన్న ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. నాలుగు గంటల సినిమా తీయాలంటే దమ్ముండాలని పేర్కొన్నారు. ఈ చిత్రం మొదటి భాగం కంటే స్కేల్ మరియు ఎమోషన్ పరంగా అద్భుతంగా ఉందని, తనకు 'ధురంధర్ 1' అంటే చాలా ఇష్టమని కానీ సీక్వెల్ దానిని మించిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా 4 గంటల సుదీర్ఘ నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులను సీటు నుంచి కదలకుండా చేయడంలో దర్శకుడు ఆదిత్య ధార్ విజయం సాధించారని, ఇది ఒక గొప్ప సాహసమని రాజమౌళి కొనియాడారు. రణవీర్ సింగ్ నటనను ప్రస్తావిస్తూ, షెడ్ లో



చెల్లెలితో వచ్చే సన్నివేశం ఒక 'మాస్టర్‌క్లాస్ ఇన్ యాక్టింగ్' అని, హమ్జా మరియు జస్కీరత్ పాత్రల్లో ఆయన మెస్మరైజ్ చేశారని అభినందించారు. అలాగే ఆర్. మాధవన్ దేశం నిస్సహాయతను తన నటనతో అద్భుతంగా పండించారని రాజమౌళి ప్రశంసించారు. సినిమాలోని రైటింగ్, మ్యూజిక్, వరల్డ్ డిజైన్ వంటి సాంకేతిక అంశాలు కూడా అద్భుతంగా కుదిరాయని ఆయన వెల్లడించారు. మరోవైపు ఈ భారీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద కూడా సునామీ సృష్టిస్తోంది, కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 350 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు తిరగరాస్తోంది.

------




# ఎఎ23పై భారీ అంచాలు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లీడ్ రోల్‌లో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ23'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమా ఇండియన్ సినీవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిం చనుండగా, సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ వీడియోతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. భారీ బ్జడెట్‌తో రూపొంద తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. బన్నీ వాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో ప్రస్తుతం పలు ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ పేరు ÷నైల్ అయిందని ప్రచారం జరుగుతుండగా, తాజాగా మరో స్టార్ హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వార్తలు పుకార్లుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి పెరుగుతోంది. ఒకవేళ ఈ కాంబినేషన్ నిజమైతే, ఇది పాన్ ఇండియా స్థాయిలో మరింత క్రేజ్ తెచ్చే ప్రాజెక్ట్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com